
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:202 | హైదరాబాద్, బుధవారం, 12 ఫిబ్రవరి 2025 | పేజీలు: 12 | వెల: 1.00

## కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాద్ వాసులు మృతి

జబల్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా (%ఖబఎవ్ర వీవశ్రీఖ%)కు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని



జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన లో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు.

జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రమాదానికి గురైన వాహనం నంబరు 1525గా గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## మానవాళికి దిశానిర్దేశం చేసేందుకు ఏఐ అవసరం.. ఫ్రాన్స్ ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోదీ..

: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నారు. ఇవాళ పారిస్‌లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మెక్రాన్?లో కలిసి ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఆయన..ఈ సమావేశంలో పలు విషయాల గురించి ప్రసంగించారు.



మానవుల దైనందిన జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి విస్తృతంగా చర్చించారు. %ూ×% ప్రయోజనాలను అందరితో పంచుకోవాలని చెబుతూనే.. కృత్రిమ మేధస్సు పక్షపాతం చూపించే గురించి కూడా హెచ్చరించారు.

పారిస్‌లో జరిగిన %ూ×% యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మానవజాతి దిశను నిర్దేశించే %ూ×% యుగం ప్రారంభంలో మనం ఉన్నాం" అని అన్నారు. భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉందని.. దీనిని స్టార్టప్‌లు, పరిశోధకులకు సరసమైన ధరకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భవిష్యత్తులో %ూ×% టెక్నాలజీ రూపకల్పనలోని అనుభవాలను, నైపుణ్యాలకు భారతదేశం ఇతర దేశాలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

"మనమంతా మన వనరులను, ప్రతిభను ఒకచోట చేర్చుకోవాలని ప్రధాని మోదీ ఏఐ సమ్మిట్‌లో వెల్లడించారు. నమ్మకమైన, పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని.. పక్షపాతం లేని నాణ్యమైన డేటాసెట్‌లను అభివృద్ధి చేసి ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. %ూ×% అనేది ప్రజలే కేంద్రీకృతంగా పని చేసేలా ఉండాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, నకిలీలకు సంబంధించిన ఆందోళనలను మనమే పరిష్కరించాలి" అని తెలిపారు.

లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ: మోదీ

ప్రధానమంత్రి మోదీ %ూ×% లక్షలాది మంది జీవితాలను మార్చడానికి ఎలా సహాయపడుతుందో ఏఐ శిఖరాగ్ర సదస్సులో వివరంగా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఇలా మరిన్ని రంగాలకు కృత్రిమ మేధ విస్తరణ చేయవచ్చని ఆయన అన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సులభంగా, వేగంగా చేరుకునే ప్రపంచాన్ని సృష్టించడంలో కూడా %ూ×% తప్పక సహాయపడుతుందని ఉద్ఘాటించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి ఆ ముగ్గురు మంత్రులు కుట్రలు: కేటీఆర్

ఖమ్మం: పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




మండిపడ్డారు. ఆ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత భారాస ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని, పువ్వాడ అజయ్ వంటి మంచి నాయకుడు ఓడిపోవడం బాధాకరమని అన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా భారాస నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు.

"తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చింది. జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల భారాసకు నష్టం జరిగింది. ఓడిపోయినా కూడా ప్రజలకు కష్టం వస్తే భారాస నాయకులు, శ్రేణులు ఏడాది కాలంగా ప్రజలకు అండగా ఉంటున్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చారు. డిప్యూటీ సీఎం సహా ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వరదల సమయంలో వారితో పైసా ఉపయోగం లేదు. కేసీఆర్ సీఎంగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామన్న భావనతో ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఉన్నారు. రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి. ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా.. విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై రేవంత్‌రెడ్డితో పోరాడాం. భవిష్యత్తులో కూడా కొట్లాడతాం. త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తా"అని కేటీఆర్ తెలిపారు.

## పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా విచారణకు అనుమతించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది.ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.

## ఈవీఎం డేటాను డిలీట్ చేయొద్దు.. ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు

%దిల్లీ: ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారంటూ సుప్రీంకోర్టు (మంగళవారం ఎన్నికల సంఘాన్ని (ప్రశ్నించింది. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో



డేటాను తొలగించరాదంటూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంలో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్( దాఖలు చేసింది. ''ఈవీఎంలలో డేటాను తొలగించకూడదు. కొత్తగా జోడించకూడదు. వాటిని పరిశీలించాల్సి ఉంది" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. అలాగే ఎన్నికల తర్వాత ఈవీఎంల నుంచి డేటాను తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తారో వెల్లడిస్తూ.. 15 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది.

ఇదిలా ఉంటే.. ఈవీఎం-వీవీప్యాట్ క్రాస్ వెరిఫికేషన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను గతంలో సుప్రీం తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లోనమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల (%ఎవూాూ%) స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

ఈవీఎంలో సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆ యూనిట్‌ను సీల్ చేయాలని ఆదేశించింది. దాన్ని కనీసం 45 రోజుల పాటు భద్రపర్చాలని సూచించింది. ఫలితాల ప్రకటన తర్వాత అభ్యర్థులు ఏడు రోజుల్లోగా తమ అభ్యంతరాలను తెలియజేయాలని పేర్కొంది. అప్పుడు ఇంజినీర్ల బృందం మైక్రో కంట్రోలర్ ఈవీఎంలో బర్న్ చేసిన మెమొరీని తనిఖీ చేయాలని తెలిపింది. ఈ వెరిఫికేషన్‌కు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలని వెల్లడించింది. ఒకవేళ ఈవీఎం ట్యాంపర్ అయినట్లు తేలితే... ఖర్చులు తిరిగి ఇవ్వాలని సూచించింది.

## కేటీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తు చేసుకుంటే.

హైదరాబాద్, ఫిబ్రవరి 11: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే అని కేటీఆర్ అంటున్నారని.. అయితే ఆయన తన చెల్లి కల్వకుంట్ల కవితను చూసి నేర్చుకోవాలని సూచించారు.

ఈ సర్వే, ప్రొఫార్మా లో ఎక్కడ తప్పులు జరిగాయో చెప్పాలంటూ మాజీ మంత్రి కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. పార్టీ ఎమ్మెల్యేలలో అసంతృప్తి అనేది తనకు తెలీదన్నారు. అలా అని తాను ఎవరిని ఎంకరేజ్ చేయడం లేదన్నారు. అయితే దేవాదాయ శాఖలో ఉద్యోగుల కొరత ఉందని.. అడ్మినిస్ట్రేషన్‌కు ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఉద్యోగులను తీసుకోవడం ఇప్పుడు కొత్తేమీ కాదని చెప్పారు.

లీగల్ లిటికేషన్స్ లేని వాటిని మొదటి దశలో సర్వే చేయాలని అదేశించామని ఆమె వివరించారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కుంభాబిషేకాలు చేయాలో లిస్ట్ తియ్యాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుందని గుర్తు చేశారు. ఫారెస్ట్‌లో సర్వేయర్ల ప్రొటెక్షన్‌పై ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు.

గత పదేళ్లలో దేవాదాయ శాఖ భూములు కబ్జా అయ్యాయని వివరించారు. అందులో గత ప్రభుత్వంలోని నేతలు అధికంగా ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ఇక మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై త్వరలో విచారణ జరుగుతుందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల సర్వేతో తమకు పేరు వస్తుందని బీఆర్ఎస్ పార్టీ తమను లక్ష్యంగా చేసుకొందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల వ్యాల్యూ ఇప్పుడే అర్థం కాదన్నారు. ఉద్యోగాలు, ఇతర అంశాల్లో బీసీలకు తీవ్ర న్యాయం జరుగుతుందని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# సౌత్ ను కూడగడుతున్న రేవంత్...

దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. అంతర్జాతీయంగా భారత పరపతి పెరుగుతున్నప్పటికీ.. స్వదేశంలోనే వివక్ష రాజ్యమేలుతోంది. 'సొమ్మొకడిది సోకకడిది' అన్నట్లు.. దక్షిణాది రాష్ట్రాల నుండి అధికంగా లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం.. కేటాయింపుల్లో మాత్రం ఈ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తోంది. అంతేకాదు, దేశం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎంతో త్యాగం చేసిన దక్షిణ భారతదేశంలో ఇప్పుడు జనాభా క్షీణిస్తోంది. ఇది, రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దక్షిణాదికి నష్టం తెచ్చేలా ఉంది. జనాభా ఆధారంగా పార్లమెంటరీ సీట్ల పునర్విభజన గురించి కూడా రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉన్నాయి. అలాంటిది, జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షించడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నది రేవంత్ వ్యాఖ్యల్లో తెలుస్తోంది.తెలంగాణ లాంటి ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాలకు.. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలకు.. బిజెపి పాలనలో లేని రాష్ట్రాలకు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి అడుగుతున్న పశ్న. తెలంగాణ వి1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కారణంగా.. మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుతుందనే వాదన మధ్య.. ఈ ప్రయత్నంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం కుట్రలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇలా, కేంద్ర విధానాలకు సంబంధించి దక్షిణాదిలో పెరుగుతున్న ఆందోళనలపై ఇటీవల కాలంలో దక్షిణాది రాష్ట్రాలు చర్చిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు, రేవంత్ వ్యాఖ్యల తర్వాత.. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. వాటి మధ్య ఎక్కువ స్వయంప్రతిపత్తి, సహకారం ఉండాలనే పిలుపు వస్తోంది.నిజానికి, జనాభా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయి. దీని వల్ల, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదు. అందుకే, జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికీ 50% సీట్లు పెంచాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్, డైరెక్ట్‌గా ప్రధాని మోడీతోనే డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎప్పటి నుండో నివేదికలు వెలువడుతున్నాయి దక్షిణాది రాష్ట్రాల్లో నియోజవర్గాలు తగ్గుతాయనే ఆందోళన పెరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా, దక్షిణాదితో పోలిస్తే ఎక్కువ లోక్‌సభ స్థానాలు, ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు వెళతాయి. అది ఉత్తరాదికి రాజకీయ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇక, కొత్త జన గణన తర్వాత జరగాల్సిన డీలిమిటేషన్ ప్రక్రియ, లోక్‌సభ నియోజకవర్గాలు తక్కువగా ఉండటం వల్ల జాతీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోతుందనే భయం బలంగా ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల కాలంలో పిల్లల్ని ఎక్కువగా కనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు సీఎంలు చేసిన విజ్ఞప్తులకు కర్ణాటక, తెలంగాణ, కేరళల నుండి కూడా మద్దతు లభించింది.దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే పార్లమెంటులో? కేంద్ర నిధుల పంపిణీలో జనాభా సంఖ్యల ఆధారంగా ఇచ్చే పక్షపాత ధోరణిని విమర్శిస్తున్నాయి. అందుకే, జనాభాను పెంచే లక్ష్యంతో దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు కూడా తీసుకుంటున్నాయి. భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరగరడం, సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడాన్ని ఇటీవలి డేటా స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం, 2050 నాటికి, ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు పైబడి ఉంటారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే ఇది మరింత ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.సంవత్సరాలుగా, దక్షిణాది రాష్ట్రాలు వారి మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతున్నట్లు గమనించాయి. ఇది సాధారణ స్థాయి కంటే మరింత దిగువకు పడిపోవడంతో ఆందోళనలు పెరుగుతున్నాయి. సంతానోత్పత్తి జాతీయ సగటు రేటు 2.0 కాగా, తెలంగాణలో అది 1.8 గా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో అది 1.7గా ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 1.6 వద్ద జాతీయ సగటు 2 కంటే కొంచెం తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు 1.8 కంటే తక్కువగా ఉంటే సంబంధిత దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద ప్రభావం చూపుతుందని ముంబయ్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ కూడా చెబుతోంది.15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన స్థాయిలతో పోల్చితే గత కొన్నేళ్లుగా రాష్ట్రాలకు ఇచ్చిన డెవల్యూషన్ చాలా తక్కువగా ఉందని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. అలాగే, తక్కువ జనాభా, ఆర్థికంగా బలమైన దక్షిణాది రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణలో కూడా వాటా తక్కువగా ఉంది. అయితే, ఈ కొలమానాల్లో బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో ఎక్కువ వాటాను పొందుతాయి. నిజానికి, దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న19.6% జనాభా నుండి దేశానికి 30% కంటే ఎక్కువ ఉఆఖతో గణనీయమైన సహకారం అందిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు 11వ ఆర్థిక సంఘం కింద 21% వాటా కేటాయిస్తే.. అది, 15వ ఆర్థిక సంఘం కింద కేవలం 15.8%కి పన్ను పంపిణీలో తమ వాటాను తగ్గించాయి. ఇది, 2011 జనాభా లెక్కల ఆధారంగా జరగడం వల్ల దక్షిణాది రాష్ట్రాలు సెంట్రల్ పూల్‌లో తమ ఆదాయ వాటాను కోల్పోయాయి. కాబట్టి, లోక్‌సభ స్థానాల విభజనపై ఉన్న సందేహాలను కేంద్రం పరిష్కరించాలనే డిమాండ్లు వస్తున్నాయి దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. జనన నియంత్రణ చర్యల నుండి మహిళలకు విద్య అందించడం వరకు, జనాభా స్థిరీకరణలో దక్షిణ భారత రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. పని చేసే వయస్సున్న జనాభా తగ్గిపోవడం వల్ల? ఆర్థిక వ్యవస్థలో సహకరించే వారి సంఖ్య తగ్గిపోతుంది. పెన్షనర్లు, ఆరోగ్య భద్రత అవసరమయ్యే వృద్ధుల నిష్పత్తి పెరుగుతూ? యువత తగ్గిపోతే ఇది కుటుంబాలపై, ప్రభుత్వాలపై ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుంది.ఉత్తర భారత రాష్ట్రాలు తమ జనాభాను నియంత్రించడానికి ఏమీ చేయట్లేదన్నది నివేదికలు చెబుతున్న మాట. కానీ, కుటుంబ నియంత్రణ చర్యలను అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఇప్పుడు సమస్యలు వస్తున్నాయి. ఇక, మోడీ ప్రభుత్వం చెబుతున్నట్లు నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికనే జరిగితే? దక్షిణాది రాష్ట్రాలు అటు ఆర్థికంగానూ.. ఇటు రాజకీయంగానూ.. తీవ్రమైన నష్టం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే, కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీ, తెలంగాణతో పాటు.. పుదుచ్చేరీ ప్రజలు కూడా ఏకం కావాలనే పిలుపునిచ్చారు సీఎం రేవంత్.కేరళలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం దేశవ్యాప్తంగా సంచలనాత్మక చర్చను లేవనెత్తింది. దక్షిణాది ఐక్యత ఎంత ముఖ్యమో వివరిస్తూ, రేవంత్ చేసిన వ్యాఖ్యలు, ఈ రాష్ట్రాలు కలిసికట్టుగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. దక్షిణాది ఏకం అయినప్పుడే హక్కులను మరింత సాధించగలవని ..

# చిరంజీవి 2.0...

కాకినాడ, ఫిబ్రవరి 11



చిరు పొలిటికల్ రీఎంట్రీ ఖాయమన్న వార్తలు ఊపందుకున్నాయి. సరిగ్గా ఇదే టైమ్‌లో బాస్ మరో బాంబ్ పేల్చేశారు. ఏకంగా ఓ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జై జనసేన అనేశారు. ఫస్ట్ టైమ్ చిరంజీవి నోటీ నుంచి జనసేన ప్రస్తావన రావడం హాట్ టాపిక్ అవుతోంది. ఫ్యాన్స్‌తో కలిపి చిరు వాయిస్ వినిపించారా లేక ఫ్లోలో మాట్లాడేశారో తెలియదు కానీ..చిరు నోట జనసేన మాట రావడం మాత్రం..అటు సినీ, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.ప్రజారాజ్యం, జనసేనపై కీలక వ్యాఖ్యలు చేశారు చిరు. జై జనసేన అని అన్నారు. ప్రజారాజ్యం పార్టీనే జనసేనగా మారిపోయిందన్న మెగాస్టార్..ఐయామ్ వెరీ హ్యాపీ అంటూ చెప్పుకొచ్చారు. చిరంజీవి వ్యాఖ్యలతో అటు మెగా, ఇటు జనసేన అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. మెగాస్టార్ కామెంట్స్ మాత్రం పొలిటికల్‌గా చర్చనీయాంశం అయ్యాయి. 26 ఆగస్ట్, 2008లో ప్రజారాజ్యం పార్టీని పెట్టారు చిరంజీవి.అప్పుడు ప్రజారాజ్యంలో యువరాజ్యం విభాగానికి పవన్ కల్యాణ్ నాయకత్వం వహించారు. 2011లో కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేశారు చిరంజీవి. అయితే ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో మెర్జ్ చేయడం పవన్ కల్యాణ్‌కు ఇష్టం లేదని అప్పట్లో పెద్దఎత్తున ప్రచారం జరిగింది. ఆ విషయంలోనే చిరుతో పవన్ విభేధించారని..కొన్నాళ్లు వాళ్లిద్దరి మధ్య గ్యాప్ కంటిన్యూ అయిందని కూడా టాక్ ఉంది. అదంతా అలా ఉండగానే 2014లో జనసేన పార్టీని పెట్టారు పవన్.మెగాస్టార్ ప్రజారాజ్యం పెట్టినప్పుడు అన్నయ్యకు అన్నివిధాలుగా అండగా ఉండి కుడిభుజంగా నిలబడ్డారు పవర్ స్టార్. కానీ జనసేన పెట్టాక చిరంజీవి ఇప్పటివరకు ఓపెన్‌గా పవన్‌కు సపోర్ట్ చేయలేదంటున్నారు ఫ్యాన్స్. మొన్నటి ఎన్నికల్లో పవన్ ప్రభంజనం సృష్టించి..మెగాస్టార్ ఇంటికి వెళ్లి మరీ బ్లెస్సింగ్స్ తీసుకున్నారు. ప్రమాణ స్వీకార వేదికపై చిరుకు పాదాభివందనం చేసి అన్నయ్యపట్ల తనకున్న మక్కువను చూపించారు. అయితే ఇప్పుడు చిరు జనసేనపై ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వడం మాత్రం పవన్ విజయానికి దక్కిన గౌరవమేనని అంటున్నారు సేనాని ఫ్యాన్స్.ప్రజారాజ్యం పార్టీతోనే పవన్ పొలిటికల్ ఎంట్రీ స్టార్ట్ అయింది కాబట్టి.. ప్రజారాజ్యమే జనసేనగా మారిందని చిరు కామెంట్ చేసి ఉండొచ్చు. అటు పవన్ పరంగ చూస్తే తన అన్నయ్య పొలిటికల్‌గా సక్సెస్ కాకపోవడాన్ని డైజెస్ట్ చేసుకోలేకే..రిస్క్ చేసి మరీ జనసేనతో తిరిగి రాజకీయ అరంగేట్రం చేశారు పవన్. ఇప్పుడు ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఫ్యూచర్‌లో పవన్ సీఎం అవుతారని అని కూడా ఆయన అభిమానులు చెప్తుంటారు. అయితే పవన్ రాజకీయాల్లో కసిగా పనిచేయడానికి ప్రజారాజ్యం తర్వాత చిరంజీవికి జరిగిన అన్యాయమేనన్న చర్చ జరుగుతోంది.కొంతకాలంగా మెగాస్టార్ చిరంజీవిని.. మళ్లీ పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందట. చిరు సేవలను వాడుకోవాలని బీజేపీ చూస్తుంటే..ఇదే అదునుగా అన్నయ్య పొలిటికల్ స్క్రీన్ మీద చూడాలని తమ్ముడు ఆశ పడుతున్నారట. ఈ మధ్యే ఢిల్లీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోదీతో కలిసి పాల్గొన్నారు చిరు. అయితే అందరిలో ఒకడిలా కాకుండా..చిరుకు ప్రత్యేక గౌరవం దక్కడంపైనే ఇంట్రెస్టింగ్ చర్చ జరిగింది. ఈ మధ్య ఢిల్లీ వేదికగా చాలా డెవలప్‌మెంట్స్ జరిగాయని అంటున్నారు. అందులో భాగంగానే చిరంజీవిని బీజేపీ రాజ్యసభకు పంపబోతుందన్న టాక్ వినిపించింది. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ సీటును తమకు కేటాయించాలని కోరుతున్నారట పవన్. జనసేన కోటాలో అన్నయ్యను పెద్దల సభకు పంపాలని..పరిస్థితులు కలిసి వస్తే రాబోయే ఎన్నికల వరకు పార్టీలో చిరును యాక్టీవ్ చేయాలని పవన్ ప్లాన్ చేస్తున్నాడట. బీజేపీతో కలిసి..సత్తా చాటితే తాను అనుకున్నట్లుగా చిరును ఉన్నతమైన స్థానంలో చూడొచ్చనేది పవన్ ఆలోచనట.ఏదైమైనా చిరు నోట జై జనసేన స్లోగన్ వినిపించడం వెనుక ఏదో వ్యూహం ఉందన్న టాక్ అయితే వినిపిస్తోంది. ఏదో కాకతాళీయంగా మాట్లాడారని అనుకోవడానికి లేదని.. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్‌కు లింకు పెడుతున్నారు. జనసేన నుంచి చిరు రాజ్యసభకు వెళ్తారా..? పొలిటికల్ స్క్రీన్‌పై మెగా బ్రదర్స్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారా అన్నది వేచి చూడాలి మరి.

# రోజాకు చెక్ పెట్టడానికి పెద్దిరెడ్డి స్కెచ్

తిరుపతి, ఫిబ్రవరి 11,



వైఎస్ఆర్‌సీపీ పరిస్థితిని మళ్లీ గాడిన పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా చేరికల్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే శైలజానాథ్ ను చేర్చుకున్న ఆయన ఉండవల్లి అరుణ్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్లను ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఖాళీగా ఉన్న ఇతర నేతల్ని కూడా చేర్చుకునే ఆలోచనలు చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలో తాజాగా మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు కుమారుడు గాలి జగదీష్ ను పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆయనకు పార్టీ కండువా కప్పే అవకాశం ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గాలి భాను ప్రకాష్ .. ముద్దుకృష్ణమనాయుడు మొదటి కుమారుడు. ఆయన రెండో కుమారుడు జగదీష్. ఆయన కూడా నగరి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకుని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. గాలి జగదీష్ కు.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన సోదరుడు గాలి భానుప్రకాష్ కు సరిపడటం లేదు. తండ్రి చనిపోయాక ఎవరి దారి వారిదయింది. ఓ సందర్భంలో ఇద్దరూ టీడీపీ టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు భాను ప్రకాష్ వైపే మొగ్గారు. తల్లి మద్దతు జగదీష్ కే ఉంది. అయితే జగదీష్ మామ కర్ణాటకకు చెందిన ఓ రాజకీయ నేత. ఆయన సాయంతో ఇప్పుడు వైసీపీలో టిక్కెట్ హామీతో చేరేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం నగరిలో జరుగుతోంది. అయితే నగరి నియోజకవర్గంలో కీలక నేతగా రోజా ఉన్నారు. అక్కడ్నుంచి రెండు సార్లు గెలిచారు. మంత్రిగా చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఇటీవల మళ్లీ తన నియోజకవర్గంలో యాక్టివ్ గా తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు పోటీగా మరో నేతను చేర్చుకుంటే రోజా మనస్తాపానికి గురయ్యే అవకాశం ఉంది. గాలి జగదీష్ చేరిక అంశంపై రోజాకు సమాచారం ఇవ్వలేదు కానీ.. విషయం మాత్రం ఆమెకు తెలిసిందని అంటున్నారు. జగదీష్ ను చేర్చుకోవద్దని పార్టీ హైకమాండ్ కు ఆమె చెప్పినట్లుగా వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. జగన్ మాత్రం ఇప్పుడు నియోజకవర్గాల్లో సామ్రాజ్యాలేమీ లేవని.. పార్టీ బలోపేతం కోసం కలసి వచ్చే నేతలందర్నీ చేర్చుకుంటామని చెబుతున్నారు. అందరూ కలిసి పార్టీని బలోపేతం చేస్తే ఎన్నికలప్పుడు టిక్కెట్ల గురించి ఆలోచిద్దామని అంటున్నట్లుగా చెబుతున్నారు. గాలి జగదీష్ ను చేర్చుకోవడం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని అనుకుంటున్నారు. పెద్దిరెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించిన తర్వాత ఆయనను తప్పించారు. పెద్దిరెడ్డి అనుచరులుగా ఉన్న నగరి కీలక నేతల్ని సస్పెండ్ చేశారు. నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడిపోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు. రాజకీయవారసత్వంపై ఇద్దరి మధ్య కొద్దిరోజులు వార్ నడిచింది.. చివరికి ముద్దుకృష్ణమనాయుడు సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. ఆ తర్వాత ఇద్దరు కుమారుల మధ్య విభేదాలు అలాగే కొనసాగాయి.. ఇద్దరు నగరి టీడీపీ ఇంఛార్జ్ పదవిని ఆశించారు. కానీ భాను ప్రకాష్‌కు ఇంఛార్జ్ పదవి దక్కడంతో జగదీష్ సొంతంగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టారు.ఈ క్రమంలో 2019 ఎన్నికల్లోల భాను ప్రకాష్‌కు టీడీపీ టికెట్ కేటాయించింది.. ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో జగదీష్ తనకు మళ్లీ అవకాశం వస్తుందని భావించారు.. నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యారు. భాను ప్రకాష్, జగదీష్‌లు టికెట్ కోసం పోటీపడ్డారు.. 2024 ఎన్నికల సమయంలో కూడా టీడీపీ భాను ప్రకాష్‌కు సీటు కేటాయించగా రోజాపై విజయం సాధించారు. జగదీష్ నగరిలో ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నగరిలో అన్నదమ్ముల సవాల్ అన్న రేంజ్‌లో రాజకీయాలు నడుస్తాయి.. అలాగే మాజీ మంత్రి రోజా జగదీష్‌తో కలిసి రాజకీయాలు చేస్తారా అన్నది చూడాలి. అయితే జగదీష్ మామకు కూడా రాజకీయ నేపథ్యం ఉందంట.. ఆయన కర్ణాటకలో మంత్రి కూడా పనిచేసినట్లు తెలుస్తోంది. దాంతో నగరిలో అంతా సద్దుమణిగిపోయిందని అనుకున్నారు కానీ.. అలాంటి పరిస్థితి లేదని.. తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. గాలి జగదీష్ ను వైసీపీలో చేర్చుకుంటే రోజా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# పవన్ కల్యాణ్ మిషన్ దక్షిణాది స్టార్ట్

విజయవాడ, ఫిబ్రవరి 11



జనసేన అధినేత పవన్ కల్యాణ్ దక్షిణాది పర్యటనలు ప్రారంభిస్తున్నారు. ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో పర్యటించనున్నట్లుగా జనసేన వర్గాలు ప్రకటించాయి. మొత్తం నాలుగు రోజుల పర్యటన ఉంటుంది. అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామస్వామి, అగస్త్యజీవసమాధి కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ పర్యటన ఉంటుంది. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో సనాతన ధర్మంపై మాట్లాడినప్పుడు.. ఆయన దక్షిణాదిలో హిందూత్వ లీడర్ గా ఆవిర్భవించేందుకు అవసరమైన కార్యాచరణ ఖరారు చేసుకుంటున్నారని రాజకీయవర్గాలు అంచనా వేశాయి. కానీ పవన్ ఎప్పుడూ అలాంటి రాజకీయ టార్గెట్లు తనకు ఉన్నాయని చెప్పలేదు. కానీ ఇప్పుడు మెల్లగా తన కార్యాచరణ ప్రారంభిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ ఆలయాలను సందర్శించబోతున్నారు. మొదటగా ఆయన కేరళ వెళ్తున్నారు. ఆయన పర్యటన ఖచ్చితంగా రాజకీయం అవుతుంది. పవన్ కల్యాణ్ రాజకీయం లేదని.. చెప్పవచ్చు. కానీ జరుగుతున్న రాజకీయంలో భాగంగానే పర్యటనలు అని మీడియా ఖచ్చితంగా ప్రచారం చేస్తుంది.కేరళ తర్వాత పవన్ తమిళనాడు వెళ్లేలా షెడ్యూల్ ఖరారు అయింది. తమిళనాడులో అధికారం అందుకోవడం బీజేపీ దీర్ఘకాలిక లక్ష్యాల్లో ఒకటి. అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తనదైన ప్రభావం చూపాలని పట్టుదలతో ఉంది. అన్నామలై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా హిందూత్వవాదం, దేశభక్తి నినాదంతో తన ప్రయత్నాలు తాను చేస్తున్నారు. అయితే అనుకున్నంతగా ప్రయత్నాలు సక్సెస్ కావడం లేదు. గతంలో ఉదయనిధి చేసిన సనాతన ధర్మ వ్యతిరేకత వ్యాఖ్యలను కూడా సరిగ్గా ఉపయోగించుకోలేకయారన్న అభిప్రాయం ఉంది. హిందూ వర్గాల్లో కదలిక తీసుకువచ్చి అందర్నీ ఏకతాటిపైకి తీసుకురావాలనుకుంటున్నారు. ఇప్పుడు ఆ బాధ్యతను పవన్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పవన్ విమర్శలు చేశారు. తమిళనాడులో పవన్ చేసే పర్యటన అక్కడి రాజకీయాల్లో మార్పులు తెచ్చే అవకాశాలు ఉన్నాయన్న అంచనాలు ఇప్పటికే ఉన్నాయి. కర్ణాటక. తెలంగాణలోనూ పవన్ ఆలయాల సందర్శన ఉంటుంది. ఇదంతా ఓ ప్రణాళిక ప్రకారం జరుగుతుందని.. ఈ వర్యటనలతో పవన్ కల్యాణ్.. దక్షిణాదిన పూర్తి స్థాయి హిందూత్వ లీడర్ గా అవతారం ఎత్తుతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

# చిరు ఫ్యాన్స్ కు పూనకాలే...

హైదరాబాద్, ఫిబ్రవరి 11,

విశ్వంభర షూటింగ్ చివరిదశకు వచ్చేసింది.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు దర్శకుడు వశిష్ట. మరోవైపు విశ్వంభర పూర్తి కాగానే.. రెండు సినిమాలు లైన్‌లో పెట్టారు చిరంజీవి. అనిల్ రావిపూడి రేసులో ముందున్నారు.

మే నుంచే ఈ కాంబినేషన్ సెట్స్‌పైకి రానుందని నిర్మాత సాహు గరపాటి క్లారిటీ ఇచ్చారు. సంక్రాంతికి సినిమా రిలీజ్ అంటూ కన్ఫర్మ్ చేసారు. చిరంజీవితో ఎప్పట్నుంచో సినిమా కోసం ప్లాన్ చేస్తున్నారు అనిల్.నిజానికి సంక్రాంతికి వస్తున్నాం కథ ముందుగా చిరుకే చెప్పారు అనిల్. అయితే అది మెటీరియలైజ్



కాలేదు. ఇప్పుడన్నీ కుదిరాయి.. బాస్‌తో పక్కా మాస్ సినిమా చేయబోతున్నారు అనిల్ రావిపూడి .విశ్వంభర విడుదలైన ఆర్నెళ్ళలోపే అనిల్, చిరు సినిమా కూడా రానుంది. అంటే ఫ్యాన్స్‌కు డబుల్ బొనాంజా అన్నమాట. 2025 సెకండాఫ్‌లో విశ్వంభర.. 2026 సంక్రాంతికి అనిల్ సినిమాలతో రానున్నారు చిరంజీవి.శ్రీకాంత్ ఓదెల సినిమా సైతం వచ్చే ఏడాదే రానుంది. నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్న ఓదెల.. దీని తర్వాత మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నారు. అంటే ఏడాదిన్నర గ్యాప్‌లోనే 3 సినిమాలతో రాబోతున్నారు మెగాస్టార్. పైగా మూడు కుర్ర దర్శకులతోనే..

## గ్యాస్ లీకయి అగ్ని ప్రమాదం..మహిళకు తీవ్ర గాయాలు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11,

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి పాపి రెడ్డి నగర్ లో సోమవారం ఉదయం ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. పాపి రెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12లోని ఓ ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగాయి.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వంట చేస్తున్న సువర్ణ(65) అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మానవత్వం చాటిన హోంమంత్రి అనిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు

నర్సారావుపేటఫిబ్రవరి 11, రోడ్డు ప్రమాద బాధితురాలికి స్వయంగా సపర్యలు చేసి హోంమంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. హోంమంత్రి అనిత గారు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం వెళ్తుండగా.. నర్సరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద బైక్ ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని చూసిన హోంమంత్రి అనిత వెంటనే కాన్వాయ్ ఆపి.. బాధితుల దగ్గరకు వెళ్లారు. గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు చేశారు. హుటాహుటిన వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

## మహాకుంభ మేళలో పాల్గోన్న రాష్ట్రపతి

ప్రయాగ్ రాజ్ఫిబ్రవరి 11,

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తరప్రదేశ్లోని మహాకుంభమేళాకు వచ్చారు. ట్లో ఆమె త్రివేణి సంగమం ప్రాంతంలో పుణ్యస్నానం ఆచరించారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ముర్ముకు యూపీ సీఎం ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్ ఘన స్వాగతం పలికారు. తరువాత ఆమె పడవలో త్రివేణి సంగమం వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు.

## కిరణ్ రాయల్ పై పోలీసులకు పిర్యాదు లక్ష్మి, కిరణ్ రాయల్ బాధితురాలు

తిరుపతి ఫిబ్రవరి 11

కిరణ్ రాయల్ వ్యవహారం పై బాధితురాలు లక్ష్మి సోమవారం నాడు ఎస్పీ ను కలిసి గ్రీవెన్స్ లో పిర్యాదు చేసారు. న్యాయం చేయాలని, కిరణ్ రాయల్ చేసిన అన్యాయం మొత్తం ఆధారాలు తో సహా అందజేసారు. డబ్బులు ఉన్నంత వరకు కిరణ్ రాయల్ నన్ను వాడుకున్నాడు. నా పిల్లలు భవిష్యత్ కోసం పోరాటం చేస్తున్నా. కిలాడి లేడీ అంటూ నాపై అసత్య ప్రచారం చేస్తున్నాడు కిరణ్ రాయల్ అని అన్నారు. అతని మాయ మాటలకు మోసపోయాను,నా పై లక్ష రూపాయలకు చెక్ బౌన్స్ కేసు ఉంది. అతనికి, నాకు కేసులు ఉన్నాయి. నిజం ఎప్పటికైన బయట పడుతుంది. నా కుటుంబ సభ్యులు నన్ను దూరం పెట్టారు, నా బిడ్డకు సర్జరీ కు డబ్బులు అడిగితే , నాదగ్గర నుంచి ఖాళీ చెక్ తీసుకున్నాడు. నాపై నిందలు వేస్తున్నారు..నన్ను ఎంతో అవమానించాడు. నా వెనక పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఉన్నారు అంటూ భయపెట్టాడు. ఎన్నికలు అయిపోగానే మొత్తం నగదు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాడు, నేను నమ్మాను,మోస పోయాను. కిరణ్ రాయల్ కు అమ్మాయిలను మోసం చేయమని పవన్ కల్యాణ్ చెప్పారా . పార్టీకి దూరంగా ఉండాలి అని జనసేన ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. 2013 నుంచి కిరణ్ రాయల్ తో సంబంధాలు ఉన్నాయి 2015 తో ముగిశాయి అంటూ అసత్య ప్రచారం చేశాడు. మానస అనే అమ్మాయిని మోసం చేశాడు, అమ్మాయి జీవితం నాశనం చేశాడు. ఆ తర్వాత నేను వచ్చాను..నేను కాక వేరొక అమ్మాయి తో చనువుగా ఉన్నాడు, కిరణ్ రాయల్ మోసగాడు అని చెప్పాను. ఆ అమ్మాయి జీవితం ఇబ్బంది పెట్టవద్దు అనుకుని ఇన్నాళ్లు బయట పెట్టలేదు. నాకు ఏపార్టీ మద్దతు లేదు, నాకు న్యాయం చేయాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కు కోరుతున్నాను.


**PUBLIC NOTICE**

The General public are hereby informed Sri. G Satyanarayana S/o. G Narsimha aged about 66 years, R/o. H. No: 2-2-1105/B/5/2/A, Tilak Nagar, Indira Nagar, Hyderabad 500 044, approached my client M/s. Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below-mentioned property by way of deposit of original title deed No: 8491/2017, dated 16.10.2017, regd., by S.R.O., Bhongiri in his favour with my client towards securing the loan amount.""If any person/s or Financial institutions have any objection, claim, or interest or Right in the below-mentioned property, they may approach the undersigned within seven days from the date of this publication, otherwise, my client will proceed with the transaction.

**SCHEDULE OF THE PROPERTY**

All that the plot No: 1061, admeasuring 240 sq. yards, situated in the phase 1 of the LAKSHMI MY MAHAA CITY in sy. No: 65, 66, 67, 68, 69/part, 70, 71, 72/part, 73, 78/part and 80 of Bhuvanagiri village and Mandal, Yadadri Bhuvanagiri District, covered under the layout vide proc., No: 01/LO/PLG/HMDA/2014, dated 30.1.2014, issued by the Metropolitan commissioner,
HMDA and bounded by:
North: 30' feet wide Road,
South: Plot No: 1042 and 1041,
East: 30' feet wide road,
West: Plot No: 1060

Sd/-
**N.V. RAMANA MURTHY, B.COM., LL.B.,**
ADVOCATE
1-2-215/15/2, DOMALGUDA, HYDERABAD.


# కల్తీ నెయ్యి వ్యవహారంలో విస్తుపోయే వాస్తవాలు

తిరుమల, ఫిబ్రవరి 11,

తిరుమల లడ్డూ వ్యవహారంపై సీబీఐ ఆధ్వర్యంలో సిట్ బృందం విచారణ వేగం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. నిన్న అరెస్టైన నలుగురిని ఈ కేసులో ఏ-2 నుంచి ఏ-5గా చేర్చారు. అలాగే నెయ్యి సరఫరాదారుల్లో ఒకరిగా ఉన్న వైష్ణవి డెయిరీ సీఈవోను ఏ-8గా పేర్కొన్నారు.కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి రావడంతో నిందితులు ఆధారాలను చెరిపివేసేందుకు ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సిట్ వెల్లడించింది. విచారణలో ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ తేల్చింది. బోలేబాబా డెయిరీ తమ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపిందని గుర్తించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా ఏఆర్, వైష్ణవి డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరిట టీటీడీ సరఫరా చేశారని గుర్తించింది.కమిషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ నెయ్యిని టీటీడీకి సరఫరా చేశారని పేర్కొంది. కల్తీ నెయ్యి కేసులో నిందితులు విచారణకు సహకరించలేదని సిట్ తెలిపింది. ఈ కేసులో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్నామని సిట్ బృందం పేర్కొంది. మరిన్ని కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తిరుమలలో లడ్డూ తయారీల కోసం వినియోగించే నెయ్యిలో కల్తీకి పాల్పడిన ఘటనలో నలుగురిని సిట్ అరెస్ట్ చేసింది. గత ఏడాది దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో సుప్రీం కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. సీబీఐ జేడీ పర్యవేక్షణలో సిట్ కొద్దినెలలుగా దర్యాప్తు చేస్తోంది. ఆదివారం లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీ వ్యవహారంలో 4గురిని సీబీఐ దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది.భోలే బాబా డైరీకి (రూర్కీ, ఉత్తరాఖండ్) డైరెక్టర్లుగా పనిచేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డైరీ(పూనంబాక) సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఎఆర్ డైరీ(దుండిగల్) ఎండి రాజు రాజశేఖరన్ లను అరెస్టు చేశారు. క్రైం నెంబర్ 470/24లో అరెస్టు చేసి నిందితులను తిరుపతి కోర్టులో హాజరు పరిచారు. ఎఆర్ డైరీ పేరుతో నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న వైష్ణవి డైరీ ప్రతినిధులు ఆ తర్వాత అక్రమాలకు పాల్పడ్డారు.ఏఆర్ డెయిరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి వైష్ణవి డైరీ టెండర్ కథ నడిపించినట్టు గుర్తించారు. రూర్కీలోని భోలే బాబా దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డెయిరీ దొంగ రికార్డులు సృష్టించింది. భోలే బాబా డైరీకి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా సామర్థం లేదని విచారణలో గుర్తించారు. మూడు డెయిరీలకు చెందిన నలుగురు అరెస్టు చేశారు.రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్(45), పోమిల్ జైన్(47).. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెనుమాకలో ఉన్న వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా (47), తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్(69)లను అరెస్టు చేశారు.

# సీఐడీతో ఆర్జీవీ గేమ్స్

ఒంగోలు, ఫిబ్రవరి 11




ఏపీసీఐడీ పోలీసుల విచారణకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డుమ్మా కొట్టారు. ఆయన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమా తీశారు. ఆ సినిమా న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవడంతో ఆయన ఆ సినిమా పేరు మార్చారు. అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు అని మార్చారు. అయితే ఈ సినిమా ఆడలేదు. తర్వాత యూట్యూబ్ లో విడుదల చేశారు. అయితే కోర్టు అభ్యంతరం తెలిపిన టైటిల్ ను అలాగే వాడారు. అది తమ మనోభావాలను దెబ్బతీసిందని టీడీపీ యు?త్ వింగ్ కు చెందిన వారు సీఐడీకి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన సీఐడీ పోలీసులు ఇటీవల ఒంగోలు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైనప్పుడు నోటీసులు ఇచ్చారు. పదో తేదీన హాజరు కావాలన్నారు. అయితే హాజరు కాలేదు. రామ్ గోపాల్ వర్మ విచిత్రమైన కారణాన్ని పోలీసులకు పంపారు. తాను తీసిన శారీ అనే సినిమా ప్రమోషన్లలో చాలా బిజీగా ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే ఆ సినిమా గురించి ఆయన చాలా కాలంగా చెబుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమోషన్లు చేస్తారో కానీ.. ఎనిమిది వారాల తర్వాత మాత్రం అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. నిజానికి ఆర్జీవీ సాక్షి కాదు. తన చాయిస్ ప్రకారం డేట్స్ ఇవ్వడానికి. ఆయన నిందితుడు. పోలీసులు చెప్పినప్పుడు విచారణకు రాకపోతే అరెస్టు చేసే అవకాశాలు ఉంటాయి. పోలీసుల విచారణకు సహకరించకపోతే ఏం జరుగుతుందో ఆయనకు తెలిసేలా చేయడానికి సీఐడీ పోలీసులు సిద్ధంగానే ఉన్నారన్న ప్రాచారం జరుగుతోంది. ప్రొసీజర్ ప్రకారం మరోసారి నోటీసులు జారీ చేయనున్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆయన కూటమి నేతలపై అసభ్య పోస్టులు పెట్టారు. ఎన్నో మాటలన్నారు. అదే సమయంలో తాను తీసిన వ్యూహం, శపథం అనే సినిమాలను ఏపీ ఫైబర్ నెట్ కు అమ్మారు. గట్టిగా రెండు వేల వ్యూస్ రాకపోయినా రూ. రెండు కోట్ల వరకూ వసూలు చేశారు. దీనిపై ఏపీ ఫైబర్ నెట్ ఇప్పటికే ఆయనకు నోటీసులు జారీ చేసింది. తన వద్ద డబ్బు లేదని ఆయన సమాచారం ఇచ్చారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీ ఫైబర్ నెట్ ప్రకటించింది. ఇలాంటి సమయంలో విచారణకు సహకరించకుండా ఆర్జీవీ వారాలకు వారాలు గడువు కావాలని కోరుతున్నారు. సోషల్ మీడియా కేసుల్లో మాత్రమే ఆర్జీవీకి ముందస్తు బెయిల్ ఇచ్చారు. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు ఆదేశిచింది. ఇతర కేసుల్లో మాత్రం ఆయనకు ముందస్తు బెయిల్ రాలేదు. ఇటీవల ఓ చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ముంబై కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఏపీలో రాజకీయాల్లో ఆయన జోక్యం చేసుకోవడం పెను సమస్యగా మారింది. పాత సినిమాలన్నీ వదిలేస్తానని కొత్తగా సిండికేట్ అనే సినిమా తీస్తానని ఆయన అంటున్నారు. ఈ కేసుల వల్ల ఆయన సినిమా తీసే అవకాశాలు కూడా తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

# మరి కేకే లైన్ సంగతేంటీ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 11

విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. కేంద్రం నుంచి ఉత్తర్వులు కూడా రాగా.. కేంద్ర కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. అయితే కొత్త రైల్వే జోన్ ప్రకటన తర్వాత ఓ అంశం ఇప్పుడు తెరపైకి వచ్చింది. కేంద్రం ఆంధ్రప్రదేశ్



మొత్తం జోన్ పరిధిలోకి తీసుకురాగా.. అదే క్రమంలో రాష్ట్రంలోనే కీలకమైన కేకే లైన్‌ను తూర్పు కోస్తా పరిధిలో నూతనంగా ఏర్పాటైన రాయగడ డివిజన్ పరిధిలోకి మార్చేసింది. అయితే ఇప్పుడు ఈ నిర్ణయం చర్చనీయాంశం అయ్యింది. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో కలిపితే ఏపీ ఆదాయం కోల్పోతుందంటున్నారు.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులు 'కొత్తవలస-కిరండూల్ (కె.కె.)లైన్‌ను రాయగడ డివిజన్‌కు అప్పగించడంతో విశాఖ డివిజన్‌కు నష్టం జరుగుతుంది' అని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పందించిన పురందేశ్వరి ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లామని.. విశాఖపట్నం డివిజన్‌లో కె.కె.లైన్ ఉండేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయానికి నిధులు కేటాయించడంతోపాటు విశాఖ డివిజన్‌ను కూడా కొనసాగించడం మంచి నిర్ణయం అన్నారు. కేంద్రం రాష్ట్రానికి భారీగా నిధులు కూడా కేటాయిస్తోందన్నారు.మరోవైపు విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లోకి మార్చడంపై బి, న్నా బి, ప్రా య ా ల ం వ్యక్తమవుతున్నాయి. కేకే లైన్ తూర్పు కోస్తా రైల్వే జోన్‌కి అత్యధిక ఆదాయం వస్తుందంటున్నారు. ఈ లైన్‌ను వదులుకుంటే విశాఖపట్నం రైల్వే డివిజన్‌కు ఆర్థికంగా నష్టం అంటున్నారు. ఈ రైల్వే లైన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలుపుతూ 446 కిలోమీటర్ల మేర ఉంటుంది. అయితే ఈ లైన్‌లో గనుల నుంచి విశాఖపట్నం పోర్టు వరకు ఐరన్ ఓర్ రవాణ చేస్తారు.. ఇలా ప్రతి ఏటా రవాణాతో రూ,10 వేల కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనాలు ఉన్నాయంటున్నారు. అందుకే కేకే లైన్‌లో విశాఖపట్నం డివిజన్‌లోనే డిమాండ్ వినిపిస్తోందిఇప్పటికే కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లోనే కొనసాగించాలని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో విలీనం చేసే చర్యలను పునఃపరిశీలించాలన్నారు. మరోవైపు వామపక్షలు, ప్రజా సంఘాలు కూడా ఈ కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కేకే లైన్‌తో కూడిన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరి ఈ అంశంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది ఓకే చెబుతుందా లేదా అన్నది చూడాలి.

## ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు

సిద్దిపేట

గజ్వేల్ (మం) రిమ్మనగూడ గ్రామంలోని ఓ ప్రైవేటు హ్వాటల్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియా తో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హజరయ్యారుఎ.

మహేష్ కుమార్ మాట్లాడుతూ ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో కేసీఆర్ సేద తీరుతున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్-బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బిఆర్ఎస్ పార్టీ మద్దతిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి గాడిద గుడ్డు తెచ్చారని అన్నారు.

ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీ. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు. బిఆర్ఎస్ లో కేటీఆర్, కవిత , హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోంది. బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్ , ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని అన్నారు.

## మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు షీ టీమ్ ఇంచార్జ్ ాఎ లావణ్య

పెద్దపల్లి ప్రతినిధి: మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు అండగా ఉంటూ సహకరిస్తాయని షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చింతలవాడలో గల రైసింగ్ సన్ స్కూల్ విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం మెంబెర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923 700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు , లోన్ యాప్స్ పేరు తో మోసాలకు గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయిలకు ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు సురేష్ , మౌనిక మరియు కరస్పండెంట్ సాయిద్ అహ్మద్, హెడ్ మాస్టర్ హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్చి, కందుల కొనుగోళ్లపై మంత్రి తుమ్మల సమీక్ష

హైదరాబాద్

మిర్చి మరియు కందుల కొనుగోళ్లపై సోమవారం నాడు సచివాలయంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు,, అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డులలో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురవకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర పొందేలా జిల్లాలలో రిజనల్ మరియు సీనియర్ ఆఫీసర్లను పంపించాలని అధికారులను ఆదేశించారు.

## కుంభమేళా లో భారీ ట్రాఫిక్ జామ్

ప్రయాగ్ రాజ్

మహా కుంభమేళాలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు త్రివేణీ సంగమానికి వెళ్లలేకపోతున్నారు. ఆదివారం ఉదయం నుంచి వాహనాలన్నీ ట్రాఫిక్లోనే చిక్కుకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు ప్రయాగ్రాజ్ రైల్వేస్టేషను కూడా అధికారులు మూసివేశారు.

## కుల గణనలో మున్నూరు కాపులకు అన్యాయం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం

హైదరాబాద్తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని చెబుతున్న కులగనలలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, తెలంగాణ విట్టల్, మంగళారపు లక్ష్మణ్ పటేల్, పద్మావతి లు మాట్లాడారు.

భారత శక్తి



## ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ వేసిన పూల రవీందర్

## వరంగల్ ఫిబ్రవరి 11

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్ గా నామినేషన్ దాఖలు చేసారు.

## హైదరాబాద్ చేరుకున్న ఛత్తీస్ గడ్ ఇంచార్జ్ సచిన్ పైలెట్

హైదరాబాద్ ఫిబ్రవరి 11

ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జం? సచిన్ పైలట్ సోమవారం ఉదయం హైదరాబాద్ కు వచ్చారు. అయనకు పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఓ ప్రైవేటు కార్యక్రమం లో పాల్గొనేందుకు అయన హైదరాబాద్ వచ్చారు.

## రంగరాజన్ ను పరామర్శించిన కేటీఆర్

రంగారెడ్డి ఫిబ్రవరి 11

చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ను కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి మరియు ఇతర నేతలు పరామర్శించారు. కేటీఆర్ మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ గారిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గం. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధోగతి పాలయ్యింది.. ఇది ఎవరు చేసినా, ఏ పేరిట చేసినా ఉపేక్షించకూడదు. దైవ సేవలో నిమగ్నమయ్యే రంగరాజన్ గారి కుటుంబ పరిస్థితే ఈ విధంగా ఉందంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఈ దాడి చేసిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## జీహెచ్ఎంసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి

హైదరాబాద్

అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి సోమ వారం నాడు హెచ్ఎంసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణలో తన ఇంటి స్థలం సేకరణ పై పునరాలోచన చేయాలని అయన కోరారు. రోడ్డు విస్తరణలో తన ఇంటి లో ఒకవైపు 20 అడుగులు మరోవైపు 30 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను కోరారు. ఇప్పటికే కేబీఆర్ పార్కు చుట్టూ 1100 కోట్ల రూపాయలతో జంక్షన్ల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూ సేకరణ సమస్య కారణంగా ఇక్కడ రోడ్డు పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశం వుంది.

## తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది

మొగుళ్లపల్లి,

తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని, కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంతకు ముందు మొగుళ్లపల్లి ఎంట్రన్స్ లోని రావి చెట్టు నుండి బస్టాండు సెంటర్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించగా, ఆ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస - బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అన్నారు.

## ఓట్ల కోసం వస్తే హామీల గురించి అడగండి కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్ ఓట్ల కోసం వస్తే హామీల గురించి అడగండి బండి సంజయ్తెలంగాణ ఓట్ల గురించి ఎవరైనా వస్తే ఇచ్చిన హామీలు ఎమయ్యాయని నిలదీయండి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నల్లగొండ జిల్లాలో జరిగిన బీజేపీ సమావేశానికి హాజరైన ఆయన ఈ అంశంపై ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నల్లగొండ జిల్లాలో జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలకు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వలంటీర్లు

విజయవాడ, ఫిబ్రవరి 11 ఏపీలో ఈ నెల 27న రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల సంధర్భంగా కూటమికి పెద్ద షాకిచ్చేందుకు రెడీ అయ్యారు వారు. వైసీపీ వేసిన ప్లాన్ లో భాగమో ఏమో కానీ, ఏకంగా నామినేషన్లు వేసి తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. వారే వాలంటీర్లు.. తమను కూటమి మోసం చేసిందని, అందుకే తమ వాణి వినిపించేందుకు ఈ మార్గం ఎంచుకున్నట్లు వారు అంటున్నారు. ఇంతకు ఇది వైసీపీ ప్లానా.. వాలంటీర్ల రివేంజా అనే రీతిలో ఉందని ప్రచారం సాగుతోంది.గత ప్రభుత్వ హయాంలో అంతా తానై నడిపించారు వాలంటీర్లు. అయితే వీరి నియామకం విషయంలో పలు మార్లు వైసీపీ నేతలే.. తమ కార్యకర్తలకే వాలంటీర్ పోస్టులు ఇవ్వాలని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. అదే ఇప్పుడు వారికి తలనొప్పులు తెచ్చిపెట్టిందని టాక్. కూటమి అధికారంలోకి రాకముందు.. కూటమి నేతలు బహిరంగ సభల్లో వాలంటీర్లకు రూ. 10 వేలు వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారం వచ్చింది.. కానీ వాలంటీర్ల వ్యవస్థకు చట్టబద్ధత గత ప్రభుత్వం కల్పించలేదని, అందుకే వారిని కొనసాగించలేమని ప్రభుత్వం తెగేసి చెప్పింది.ఈ తరుణంలో వాలంటీర్లు రోడ్డెక్కారు. నిరసనలు తెలిపి తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం మాత్రం వాలంటీర్లు పంచే పింఛన్ లను ప్రతి నెలా సచివాలయ సిబ్బంది చేత పంపిణీ ఏ ఆటంకం లేకుండా సాగిస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడ గత ప్రభుత్వం వాలంటీర్లకు అన్యాయం చేసిందని, వారు ప్రభుత్వంలో భాగస్వామ్యం కాలేదంటూ తెగేసి చెప్పారు. ఇది ఇలా ఉంటే మన పార్టీ కార్యకర్తలే వాలంటీర్లుగా ఉండాలని వైసీపీ నేతలు చేసిన మాటలే ఇప్పుడు వాలంటీర్లకు ఉద్యోగాలు లేకుండా చేశాయని రాజకీయ విశ్లేషకుల అంచనా.ఇది ఇలా ఉంటే ఎన్నికల సమయంలో కొందరు వాలంటీర్లు, వైసీపీకి మద్దతుగా నిలిచేందుకు రాజీనామా చేశారు. ఆ రాజీనామాలు కూడ అప్పట్లో ఆమోదించబడ్డాయి. ఏదిఏమైనా తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వాలంటీర్లు మాత్రం పట్టుబడుతున్నారు, ఇలాంటి సమయంలో ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయి. వైసీపీ మాత్రం పోటీలో నిలుస్తుందా లేదా అన్నది ఇంకా క్లారిటీ లేదు. అయితే కూటమికి వాలంటీర్లు మాత్రం బిగ్ షాక్ ఇచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా ? గుంటూరు జిల్లాల లో వాలంటీర్లు నామినేషన్ దాఖలు చేశారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన మమత మాట్లాడుతూ.. వాలంటీర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, అందుకే చట్టసభల్లో వాలంటీర్ల వాణి వినిపించేందుకు నామినేషన్ వేసినట్లు చెప్పారు. తనను గెలిపిస్తే వాలంటీర్ల సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తానంటూ ప్రకటించారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలలో శివ గణేష్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం మీద ఇదంతా వైసీపీ వేసిన ప్లాన్ గా కొందరు కూటమి నేతలు విమర్శిస్తుండగా, మరికొందరు వాలంటీర్లు చేస్తున్న పోరాటానికి సూపర్ రివేంజ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# జగన్, విజయసాయి ... డైరక్ట్ ఫైట్...

విజయవాడ, ఫిబ్రవరి 11,



లండన్ ట్రిప్ నుంచి రాగానే ఎన్నికల్లో విజయంపై బోల్డు ధీమా వ్యక్తం చేస్తున్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్.. వచ్చే ఎన్నికల్లో గెలిచి ఏకంగా 30 ఏళ్లు అధికారంలో కొనసాగుతానని తన జోస్యం తానే చెప్పేసుకుంటున్నారు. పవర్ పోయి 8 నెలలు కాకుండానే మళ్లీ గెలుస్తాం.. 30 ఏళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని పాత పాట అందుకున్నారు. వైసీపీ రాష్ట్రాన్ని ఏలుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అక్కడితో ఆగితే బాగుండేదేమో.. కాని ఆ సెల్ఫ్ జాతకం చెప్పుకుంటున్న క్రమంలో ఆయన పార్టీని వీడిన కీలక నేతలు, రాజీనామా చేసిన మాజీ రాజ్యసభ సభ్యుల విశ్వసనీయత గురించి మాట్లాడారు.జగన్ ఆ ప్రెస్మీట్లో ముందు తాను చెప్పాలనుకుంది చెప్పేశారు. తర్వాత ఎవరో రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు రియాక్ట్ అయిన ఆయన క్రెడిబిలిటీ గురించి లెక్చర్ ఇచ్చారు. అది ఆయన ఉద్దేశపూర్వకంగా మాట్లాడారో? లేకపోతే ఆ ఫ్లోలో అనాలోచితంగా నోరు జారారో కాని అది ఇప్పుడు ఆయనకు బూమరాంగ్ అవుతుంది. జగన్ వ్యాఖ్యలపై అక్రమ ఆస్తుల కేసుల్లో జగన్ సహ నిందితులు, మాజీ ఎంపీలు విజయసాయిరెడ్డి, వోపిదేవి వెంకటరమణలు వెంటనే రియాక్ట్ అయి కౌంటర్ ఇవ్వడంతో.. జగన్ క్రెడిబిలిటీ గురించి మాట్లాడి సెల్ఫ్గోల్ చేసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ముఖ్యంగా విజయసాయిరెడ్డి వైసీపీ స్థాపన దగ్గర నుంచి జగన్ వెన్నంటే ఉన్నారు.. అంతకు ముందు జగన్ తండ్రి, తాతల హయాం నుంచి ఆడిటర్ అయిన సాయిరెడ్డికి ఆ కుటుంబంతో అనుబంధం ఉంది. జగన్ లోటుపాట్లు, ఆర్థిక మూలాలు, లావాదేవీల లెక్కలు ఒక ఆడిటర్గా సాయిరెడ్డి వేళ్ల మీద ఉంటాయి. వైఎస్ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతో ఆయన మొదటి నుంచి జగన్కు వీరవిధేయుడిగానే వ్యవహరిస్తూ వచ్చారు. అక్రమాస్తుల కేసులో జగన్తో కలిసి 16 నెలలు రిమాండ్ ఖైదీగా గడిపారు . పార్టీ పదవికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పుడు కూడా సాయి రెడ్డి ఆయన్ని పల్లెత్తు మాట అనలేదు.రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన సాయిరెడ్డి లోటస్పాండ్లోని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఇంటికి వెళ్లడం, దాదాపు 3 గంటల పాటు భేటీ అవ్వడం రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టించింది. జగన్, షర్మిలల మధ్య కుటుంబ, రాజకీయ విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్న నేపథ్యంలో విజయసాయిరెడ్డి స్వయంగా వెళ్లి షర్మిలను కలవడం రకరకాల చర్చలకు తావిచ్చింది. విజయసాయిరెడ్డిపై అనేక సందర్భాల్లో షర్మిల ఘాటైన విమర్శలు చేశారు. వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని విజయసాయి ప్రకటించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపారు.అలాంటి షర్మిలతో భేటీ సందర్భంగా విజయసాయి ఏం మాట్లాడి ఉంటారా అన్న ఉత్కంఠ కొనసాగుతున్న సమయంలో షర్మిలే ఆ సస్పెన్స్కు తెర దించారు .. విశ్వసనీయత గురించి మాట్లాడిన జగన్కు సాయిరెడ్డి కౌంటర్ ఇచ్చిన తర్వాత షర్మిల మీడియా ముందుకొచ్చి ఆయనతో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలను ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్కు అత్యంత సన్నిహితుడిగా ఫోకస్ అయిన విజయసాయి.. వాస్తవానికి జగన్తో ఎన్నో ఇబ్బందులు పడ్డారంట.క్యారెక్టర్ అంటే ఏంటో జగన్ మరిచిపోయారని.. అలాంటి జగన్ క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారని షర్మిల యద్దేవా చేశారు.. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి తెచ్చినప్పుడు జగన్ క్యారెక్టర్ అర్థమైందని దెప్పిపొడిచారు. సొంత మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని జగన్ ఎన్నో కుట్రలు చేస్తున్నారని? తన పిల్లలకు ముఖం చూపించే ధైర్యం జగన్కి ఉందా అని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నంత కాలం జగన్ అపాయింట్మెంట్ దొరకడమే గగనంగా ఉండేది. మంత్రులు, ఎమ్మెల్యేలనే తన ప్యాలెస్ బయట నిలబెట్టేసిన ఆయన.. పరదాల మాటున పనిపాలన సాగించి.. కార్యకర్తలను ఎప్పుడూ పట్టించుకోలేదు. అలా రాచరిక పాలన సాగించిన జగన్ ఓటమి తర్వాత ఇంత కాలానికి వాస్తవ లోకంలోకి వస్తున్నారు. పార్టీ నుంచి పెరిగిపోతున్న వలసలతో బెంబేలెత్తిపోతూ.. వారికి నేనున్నానని భరోసా ఇచ్చేప్రయత్నం చేస్తున్నారు. దానిపై షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగన్, షర్మిల లెక్కలు ఎలా ఉన్నా.. ప్రస్తుతం విజయసాయిరెడ్డి ఎపిసోడ్ పొలిటికల్ సర్కిల్స్లో హాట్ టాపిక్గా మారింది. జగన్ లెక్కలు, బొక్కలు అన్నీ తెలిసిన విజయసాయిరెడ్డి ట్వీట్తో జగన్కు కౌంటర్ ఇచ్చినప్పుడే అందరూ ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. అంతకు ముందే ఆయన షర్మిల నివాసానికి వెళ్లి జగన్ నిర్వాకాలపై ఓపెన్ అయ్యారని తెలిసి ఇప్పుడు వైసీపీ వర్గాలు ఉలిక్కిపడుతున్నాయి. సాయిరెడ్డి రాజీనామా తర్వాత ఒకటొకటిగా వెలుగు చూస్తున్న ఉదంతాలతో ఆయన ఎప్పటి నుంచో జగన్పై అసంతృప్తితో ఉన్నారని స్పష్టమవుతుంది. ఇక జగన్తో అమీతుమీ తేల్చుకోవడానికి ఆడిటర్ రెడీ అయ్యారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ లో జే ఎస్ కే ఎస్ విద్యార్థిని విద్యార్థుల హవా బ్లాక్ బెల్ట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ విజేత ఎం ముక్తిశ్రీ

రామగుండం:నర్సంపేట లోని ఎం. ఏ. ఆర్ గార్డెన్స్ లో షటోకాన్ జపాన్ కరాటే డు ఇండియా హంబ్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే 2024 -25 ఈ టోర్నమెంట్ లో పలు రాష్ట్రాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్



విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేకమైన ప్రతిభ కనబరిచి కటాస్ మరియు కుమితి విభాగం లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు.బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగం లోహేమలత మహజి బంగారు పతకంస్నేహ సుల్తానా బంగారు పతకంఎం ముక్తిశ్రీ బంగారు పతకంబ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలోహేమలత మహజి, బంగారు పతకంఎం ముక్తిశ్రీ బంగారు పతకంసునీహసుల్తానా వెండి పతకంకలర్ బెల్స్ కటాస్ విభాగంలోపి రోహన్ వెండి పతకండి అక్షిత్ రెడ్డి వెండి పతకఐ శివాష్ బంగారు పతకంకే కార్తిక వెండి పతకండి శ్రీ వర్షిని వెండి బతకంఎం కార్తికేయన్ బంగారు పతకంపి మోహిత్. బంగారు పతకంకీర్తి మహాజీ వెండి పతకంసిహెచ్ అశ్విన్ వెండి పతకంఏ మనస్విని వెండి పతకంసంయుక్త వెండి పతకంటి పవన్ కుమార్. వెండి పతకంరిషి వరుణ్ కె వెండి పతకంఎండి సుహాన్ వెండి పతకంపి శ్రీ రాజ్ వెండి పతకంకలర్ బెల్స్ కుమితి విభాగములోపి రోహన్ వెండి పతకంకీర్తి మహజి బంగారు పతకంఎం కార్తికేయన్ వెండి పతకం

సంయుక్త బంగారు పతకంఏ మనస్విని బంగారు పతకం

ఈ ఇన్విటేషన్ నేషనల్ కరాటే టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రెటరీ ఎం రమేష్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ వీరవిహార్ మరియు చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## కుళాయి విషయం వద్ద చెలరేగిన ఘర్షణలు..

### తలలు పగలగొట్టుకున్న ఇరువర్గాలు మనుబోలు మండలం బద్దెవోలు గ్రామం ఎస్సీ కాలనీలో ఉద్రిక్తత

నెల్లూరు

స్థానిక వీధి కుళాయి విషయంలో చెలరేగిన వివాదం...ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. కర్రలు , రాళ్ళతో పరస్పర దాడులు జరిగాయి. ఘటనలో ఏడు మందికి గాయాలు అయ్యాయి. బాధితులు గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఖని లో దూర విద్యను దూరం చేయద్దు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ దూర విద్యా ఆధ్యయన కేంద్రం యాధావిధిగా కొనసాగించాలి

### కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ & రిజిస్ట్రార్ లను కోరిన మద్దెల దినేష్.

గోదావరిఖని :పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సీఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు మరియు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు.గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని,శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు.సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యా అధ్యయన కేంద్రం నడుస్తున్నదని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని ఆయన అన్నారు.ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మరియు మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని ఆయన అన్నారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన మరియు స్థానిక విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# సమ్మర్ లో నీటి కష్టాలు తప్పవా

హైదరాబాద్, ఫిబ్రవరి 11

సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరవాసులను నీటి కష్టాలు వెంటాడుతాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఉంటుంది. ఆసారి కూడా సమ్మర్‌లో నేటి కష్టాలు తప్పేలా లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయి. గ్రేటర్ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరులశాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా.. మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. జనవరి చివరి నాటికి నగరంలో సగటున 9.46 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శివారు ప్రాంతాల్లో మాత్రం భూగర్భ జలాలు పెరిగాయి. మెయిన్ సిటీలో మాత్రం గణనీయంగా తగ్గాయి. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. రికార్డు స్థాయిలో కూకట్‌పల్లి ప్రాంతంలో 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. ఆ తర్వాత స్థానంలో 24.71 మీటర్ల లోతుతో మల్కాజిగిరి రెండో స్థానంలో ఉంది. 20.08 మీటర్లతో ఎస్సార్ నగర్ మూడో స్థానంలో ఉంది. ఈ ప్రాంతాలతో పాటుగా.. ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లలో పదిమీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే ఇంత లోతున భూగర్భ జలాలు ఉంటే.. ఎండలు ముదిరితే మరింత లోతుకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు. వీటిని బట్టి ఈసారి నగరవాసులకు నీటి కష్టాలు తప్పేలా కనిపించటం లేదని చెబుతున్నారు.

# బద్వేల్ లో రాష్ట్ర మంత్రులు సబిత ఫరూక్

బద్వేలు ఫిబ్రవరి 11,

బద్వేల్ లో రాష్ట్ర మంత్రులు సబితా ఫరూక్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్నారు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే ఒక్క కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యంలో బద్వేల్ లో మంత్రులు కాసేపు ఉన్నారు వారిని కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ రెడ్డితో వారు స్థానిక తెలుగుదేశం పార్టీ రాజకీయాల గురించి సమస్యల గురించి మాట్లాడడం జరిగింది మంత్రులు పార్టీ కార్యాలయానికి వస్తున్న విషయం తెలిసి కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు పార్టీ కార్యాలయంలో నాయకులు అధికారుల తో కలిసి మంత్రులు అల్పాహారం తీసుకున్నారు కూటమి నాయకులు బిజెపి అభ్యర్థి బొజ్జ రోశన్న బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి పార్టీ నాయకులు బిగ్ బాస్ నాగభూషణం పలువురు నాయకులు మంత్రుల ను కలిసిన వారిలో ఉన్నారు మంత్రులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఇదే సందర్భంగా మంత్రులకు బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మున్సిపాలిటీలో చేపట్టే అభివృద్ధి పనుల గురించి వివరించి వినతి పత్రం ఇచ్చారు అలాగే బద్వేలు తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు బద్వేలు పట్టణ గ్రామీణ పోలీస్ సిఐలు ఎస్సైలు మంత్రులను కలిశారు

# జీవితంలో ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి

విజయవాడ, ఫిబ్రవరి 11

ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం గురించి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రేపటికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 8 నెలలు పూర్తవుతోంది. మనపై విశ్వాసం ఉంచి, బదిలీ వైసీపీ పరిపాలనను ప్రజలు అంగీకరించలేదు. సాధారణంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు ఏదో ఒక సవాలు ఉంటుంది. కానీ, అధికారం చేపట్టింది అనంతరం నా జీవితంలో ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏపీలో వైసీపీ పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు కూటమికి ప్రజలు భారీ మెజార్టీతో అధికారమిచ్చారు. గవర్నమెంట్ ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు వేగం పెంచాలి. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయో దానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలి. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయి. ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఏళ్లి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదు?. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను పరిశీలించి ఆ ఫైళ్లను సాధ్యమైనంత త్వరగా సమీక్షించాలి. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు ఆరు నెలలు, సంవత్సరం వరకు తమ వద్ద ఫైళ్లను ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని చంద్రబాబు సూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున 3 రోజుల్లోనే ఫైళ్ల క్లియరెన్సు అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈఓ. సీఎం చంద్రబాబుకు తెలిపారు.

# బ్యాంకుల్లో అన్ క్లెయిమ్డ్ మనీ 78 వేల కోట్లు

ముంబై, ఫిబ్రవరి 11

దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేదు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లెమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లెమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది. అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఆది క్లెమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉ ంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉ ండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉ ండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్‌క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలకు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్‌లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లెయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. సింపుల్‌గా కింద ఉన్న ఆర్బీఐ వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. వెబ్‌సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటీపీ ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా ఆలా ఏదైనా బ్యాంకుల్లో మీ డబ్బు మూలుగుతుందేమో కూడా చూసుకోవచ్చు. అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన అన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది.

# బీరు బాటిల్‌పై రూ.10 వడ్డన..

హైదరాబాద్, ఫిబ్రవరి 11,

ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. విద్యుత్ వినియోగంపెరిగింది. ఇలాంటి తరుణంలో మందు బాబులు చల్లటి బీర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు షాక్ ఇచ్చాయి. మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. వాతావరణంలో మార్పులతో ఈసారి ఫిబ్రవరిలోనే భానుడు భగ్గుమంటున్నాడు. వేడి, ఉక్కపోత పెరుగుతోంది. దీంతో ఫ్యాన్లు, కూలర్ల వినియోగం పెరిగింది. ఈ తరుణంలో శీతల పానీయాల అమ్మకాలూ ఊపందుకున్నాయి. ఇక మందుబాబులు చల్లని బీర్లు కోరుకుంటున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలుమందు బాబులకు షాక్ ఇచ్చాయి. ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలో రూ.99 అమ్మే బ్రాండ్, బీరు మినహా మిగతా అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచింది ఎక్సైజ్ శాఖ. విదేశీ తయారీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధించనుంది. రిటైల్ విక్రయాల మార్జిన్‌ను ఇటీవల 14.5 శాతం నుంచి 20 శాతానికి పెంచిన ప్రభుత్వం తాజాగా మళ్లీ పెంచింది. తాజాగా ఏపీలో మద్యం ధరలు ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు ఎక్సైజ్ శాఖమిషనర్ నిశాంత్‌కుమార్‌తెలిపారు. ధర రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు జరుగుతున్న అసత్య ప్రచారం నమ్మొద్దని కోరారు. బాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు పేర్కొన్నారు. రూ.99 లిక్కర్, బీర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. కొత్త ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ పెంపు నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు. ఇక తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతూ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ధరలు పెంచాలని తయారీ కంపెనీలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. అయితే గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏదారిగా వాయిదా వేస్తూ వచ్చాయి. చివరకు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. బీర్లపై 15 శాతం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళవారం(ఫిబ్రవరి 11)నుంచే అమలులోకి వస్తాయి. జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫారసుల మేరకు ధరలు పెంచారు. దీంతో రేపటి నుంచి అన్ని బ్రాండ్ల బీర్ల ధరలు 15 శాతం పెరగనున్నాయి.




# కుంభమేళలో 300 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్

లక్నో, ఫిబ్రవరి 11, సంక్రాంతి పండుగ రోజు నుంచి మహా కుంభమేళా మొదలైంది. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. భారీ ట్రాఫిక్ జామ్‌ల కారణంగా మహా కుంభమేళాకు వెళ్లే వేలాది మంది భక్తులు రహదారులపై తిండి నీళ్లు లేక నానాయాతన పడుతున్నారు. మీడియా నివేదికల ప్రకారం, నిలిచిపోయిన వాహనాల క్యూ 300 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నట్లు తెలుస్తోంది. వసంత పంచమి నాడు అమృత స్నాన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మరణాల తరువాత ఇప్పుడు కుంభమేళాలో జనసమూహం తగ్గవచ్చని ఊహాగానాలు వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి దీనికి విరుద్ధంగా కనిపిస్తోందిజ ఎందుకంటే ప్రతిరోజూ లక్షలాది మంది పవిత్ర స్నానం కోసం ప్రయాగ్‌రాజ్ వైపు వెళుతున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించడం కష్టమని భావించిన పోలీసులు, యుపి, పొరుగున ఉన్న మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సమాచారం ప్రకారం.. "ఈ రోజు ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లడం అసాధ్యం ఎందుకంటే 200-300 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఉంది" అని పోలీసులు తెలిపారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రద్దీ కారణంగా ఈ జామ్ ఏర్పడిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రేవా జోన్) సాకేత్ ప్రకాష్ పాండే తెలిపారు. కొన్ని రోజుల్లో పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని, ప్రయాగ్‌రాజ్ పరిపాలన సమన్వయంతో మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నట్లు ఆయన అన్నారు. "వాహనాలు 48 గంటలుగా నిలిచిపోయాయని చెబుతున్నారు. 50 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయడానికి దాదాపు 10 నుండి 12 గంటలు పడుతోంది." అని ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఒక వ్యక్తి తెలిపారువారణాసి, లక్నో, కాన్పూర్ నుండి ప్రయాగ్‌రాజ్ వెళ్లే మార్గాల్లో 25 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కుంభమేళా జరుగుతున్న నగరం లోపల కూడా దాదాపు ఏడు కిలోమీటర్ల పొడవునా జనసందోహం నెలకొంది. ఢిల్లీ, ముంబై, రాజస్థాన్, గుజరాత్ మొదలైన రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు కూడా చిక్కుకున్నారు. అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ.. జాతర స్థలానికి పెద్ద సంఖ్యలో వాహనాలు చేరుకోవడమే ఈ జామ్‌కు కారణమని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి, ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్‌ను మూసివేశారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ప్రయాగ్‌రాజ్ జంక్షన్ మూసివేశారని ప్రచారం జరుగుతుంది. ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ వెలుపల భారీ రద్దీ కారణంగా, ప్రయాణీకులు స్టేషన్ నుండి బయటకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందువల్ల భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని దానిని మూసివేయాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారి కుల్దీప్ తివారీ తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే ప్రయాణికులు భయపడవద్దని రైల్వేలు స్పష్టం చేశాయి. మహా కుంభమేళా దృష్ట్యా, సాధారణ , ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నగరంలో సంగం స్టేషన్‌తో సహా మొత్తం 9 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. దీనితో పాటు ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ మినహా మిగిలిన ఎనిమిది స్టేషన్ల నుండి రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నట్లు రైల్వే స్పష్టం చేసింది

# గండవరంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగింపు

నెల్లూరునెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గండవరం గ్రామంలో టిడిపి నాయకులు పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలోదివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించడం తీవ్ర రాజకీయ చర్చకు దారితీసింది, ఈసందర్భంగా టిడిపి నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా, ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతూ ఉండడంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించామని అన్నారు. దీనికితోడు ప్రముఖ శైవక్షేత్రమైన గండవరం ఉదయకళేశ్వరుని రథోత్సవం, కల్యాణోత్సవం పురస్కరించుకొని గ్రామంలో భారీ ఎత్తున ప్రజలు హాజరవుతారని ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా గ్రామంలో రోడ్డుపక్కన ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు.. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికే వైసిపి టిడిపి మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగింపుతో గ్రామంలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా మారాయి, అలాగే వైసిపి పార్టీవారు ఈ చర్యను తీవ్రంగా ఖండించారు.

# మంత్రి ఇలాకాలోనే భారీగా వసూలు..!

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 11,

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ అమ్యామ్యా లకు అలవాటు పడిందని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఏ చిన్న పని జరగాలన్నా భారీ స్థాయిలో ముడుపులు ముట్ట చెప్ప నిదే పనులు జరిగే పరిస్థితి లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గౌడ సామాజిక వర్గం కుటుంబీకులు తమ వృత్తిని కొనసాగిం చడం కోసం కల్లుగీత కార్మికులుగా గుర్తింపు కోసం కోపరేటివ్ సొసైటీ, టీఎఫ్ టీ లైసె న్సులు పొందాలంటే లక్షలు ముట్ట చెప్పాల్సి న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు ఎక్కనలోని గీత కార్మికునికి సైతం లైసెన్స్ లు ఇచ్చేందుకు ఆప్కారీ శాఖ అధికారులు అవినీతి సొమ్ముకు కక్కుర్తి పడు తున్నారు. ఆయా సర్కిల్ స్టేషన్ పరిధిలోని కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికా రుల వరకు ఒకే రకమైన దోపిడీకి అలవాటు పడ్డట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ముడుపులన్నీ మంత్రులకు వాటాల పేరుతో నే దబాయించి వసూలు చేస్తున్నట్లు ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో టీఎఫ్టీ లైసెన్స్ కోసం సుమారు లక్షల నుంచి రెండు లక్షల దాకా వసూళ్లు చేస్తున్నారు. దీంతోపా టు సందర్భాన్ని బట్టి దావత్ కూడా ఇవ్వా ల్సిందే నని బాధితులు వాపోతున్నారు. అరత ఉన్నప్పటికీ లైసెన్సులు పొందే పరి స్థితి లేకపోవడంతో నిరుపేద కల్లుగీత కార్మి కులు మనోవేదనకు గురవుతున్నారు. ము డుపులు ఇచ్చిన వారికి మాత్రం అధికారి ఫీల్డ్ లోకి వెళ్లకుండా వారి స్థానంలో అధికా రి హోదాలో ఓ ఫోటోగ్రాఫర్ ను పంపి స్వ యంగా చెట్టెక్కినట్లు సృష్టించి ఫోటోలు ఆధారంగా చూపి లైసెన్సులను ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. దీంతో అరత లేని లైసెన్స్ దారులు విషపూరితమైన మత్తు పదార్థాలు వినియోగించి కృత్రిమంగా కల్తీ కల్లు తయా రుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వా త ఈ దోపిడీ మరింత పెరిగిందని ఆయా గ్రామాల గౌడ సామాజిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఐదు సర్కిల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉండగా జిల్లావ్యాప్తంగా టీఎఫ్టీ లైసెన్స్ పొందిన వారు 221, టిసిఎస్ కో-ఆపరేటివ్ సొసైటీలు 59 ఉన్నాయి. గౌడ సామాజిక వర్గంలోని నిరుద్యోగులు చెట్టు ఎక్కి కల్లు గీసే వృత్తిని ఎంచుకొని ఆ ప్రతిభ ఉన్నవారికి ప్రభుత్వం టీఎఫ్టీ, టిసిఎస్ లైసెన్సులు సాధారణ డిడి రూపంలో మాత్ర మే తీసుకోవాల్సి ఉంది. కానీ ఆయా సర్కిల్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు అడ్డగో లుగా వారి నుంచి ముడుపులు ఆశిస్తున్నా రని తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరి కొందరిలో అరత లేకపోయినా ముడుపు లందుకొని నిబంధనలకు విరుద్ధంగా వారికి లైసెన్సులను ఇస్తున్నట్లు అరత గల గౌడ సామాజిక వర్గం ఆరోపిస్తు న్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న నాగర్క ర్నూల్ జిల్లాలో ఏ స్టేషన్లో చూసిన ఆప్కారి శాఖ అధికారులు ముడుపుల ముట్ట చెప్పం డి పని చేయడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ముడుపులమ్మ వాటా లు ఉ న్నతాధికారులు ప్రజాప్రతినిధులకు వెల్తాయని బాహాటంగానే చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ వ్యవ హారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మరింత పెచ్చుమీరిపోయిందని తద్వారా కల్తీకల్లు మాఫియా మరింత పెరుగుతుందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (జి )నుండి (ఒ ) మరియు 22 (2) (జి ) (ఎ ), (ఎ ) 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫెజి ఎబీ ఫ్వాలి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం. 12-02-2025 ఉదయం 6:00 నుండి 27-02-2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వాహకులు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 12-02-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 27-02-2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 టిఎ (ం), 45టిఎ (ం), 65టిఎ (ం), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ ఓ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి.ఎన్.ఎస్, సెక్షన్ 70(ం), 70(ఽ) 70 అ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# 1000 ఎకరాలు... 20 వేల కోట్లు..

హైదరాబాద్, ఫిబ్రవరి 11,

హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లోని ప్లాట్లను విక్రయించేందుకు హెచ్ఎండియే మరోసారి సిద్ధమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కోకాపేట, మోకిలా, తొర్రూర్, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో హెచ్ఎండీఏ భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసింది. కోకారపేటలో రికార్డు స్థాయిలో ఎకరం రూ.100 కోట్లు ధర పలికింది. అయితే అప్పట్లో తొర్రూర్‌లో 117 ఎకరాల్లో 1000 ప్లాట్లతో హెచ్ఎండీఏ వెంచర్ వేసింది. అందులోని కొన్ని పాట్లు అమ్ముడుపోయాయి. బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో 101 ప్లాట్లు, మోకిలలో 165 ఎకరాల్లో 1321 ప్లాట్లు వేలంలో అమ్ముడు పోయాయి. అవన్నీ కూడా భారీగా ధర పలికింది. అయితే తొలి వాయిదా చెల్లింపు విషయంలో చాలామంది చేతులు ఎత్తేశారు. ప్రస్తుతం ఈ లేఅవుట్లలో 80 శాతం ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని గుర్తించి మరోసారి వేలం వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అయితే కోకాపేట తదితర ప్రాంతాల్లో భూములు రికార్డు ధర పలకటం వెనకు కుట్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. ప్రైవేటు భూములు ఉన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా అక్కడ ధరలు పెంచేందుకు ఆన్‌లైన్‌లో అధిక ధరకు కోట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఆయా ప్రాంతాల్లోని భూములు, ప్లాట్ల ఆన్‌లైన్ వేలానికి సంబంధించి ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడానికి హెచ్ఎండీఏ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్‌పై మార్కెట్‌లో నెలకొన్న కొంత స్తబ్దత ప్రభావం వేలంపై పడే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల వరకు అవసరమని అంచనా. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 1000 ఎకరాలకు పైనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. కొన్ని లేఅవుట్లలో ప్లాట్లు విక్రయించగా.. అందులో కొన్నింటికి డబ్బులు చెల్లించకపోవడంతో కేటాయింపులు క్యాన్సిల్ అయ్యాయి. ఇలాంటి ప్లాట్లను ఇప్పటివరకు 500 వరకు గుర్తించగా.. వీటిని విక్రయించి రూ.1000 కోట్లు ఆర్జించాలని ప్లాన్ చేస్తోంది. ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకుంటుండగా.. పూర్తిస్థాయిలో ఊపు వచ్చిన తర్వాత వేలం వేస్తే మంచి డిమాండ్ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే వేలంపై నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు.

# ఎవరీ రాఘవ రెడ్డి....

హైదరాబాద్, ఫిబ్రవరి 11

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచి న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన వీరరాఘవరెడ్డి తాను స్థాపించిన రామరాజ్యం సంస్థలో సభ్యులను చేర్పించాలని, తమకు ఆర్థిక సాయం చేయాలని రంగరాజన్‌ను డిమాండ్ చేయగా, దానికి ఆయన నిరాకరించారు. దీంతో వీరరాఘవరెడ్డి తదితరులు రంగరాజన్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకొన్నా మని, అరెస్ట్ అయిన వారిలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారిని గుర్తించామన్నారు. తాము స్థాపించిన రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించడంతో పాటు తమకు ఆర్థిక సాయం అందించాలని పలుమార్లు వీరరాఘవరెడ్డి రంగరాజ న్‌ను సంప్రదించగా ఆయన నిరాకరించడంతో దాడికి పాల్పడినట్లు డీసీపీ పేర్కొన్నారు. దాడి ఘటనలో పోలీసులు మొత్తం 22 మందిని గుర్తించారు. 17 మంది నిందితుల ఆచూకీ తెలిసినట్లు అందులో తెలంగాణకు చెందిన ఏడుగురు, ఏపీకి చెందిన 17 మంది ఉన్నారని చెప్పారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు.ఏపీకి చెందిన వీరరాఘవరెడ్డి 2022లో రామరాజ్యం స్థాపించారు. తాను స్థాపించిన రామరాజ్యం సంస్థను బలోపేతం చేసేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రామరాజ్యంలో చేరిన వారికి కొన్ని నియమ నిబంధనలు కూడా పెట్టారు. ఇందులో చేరిన వారికి నెలవారీగా రూ.20వేల జీతం ఇస్తానని సభ్యులకు వివరించి వారికి నియమనిబంధనల గురించి వివరించారు.ఇటీవల తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించి రామ రాజ్యం విధివిధానాల గురించి సభ్యులకు హితబోధ చేశారు.


**PUBLIC NOTICE**

The general public is hereby informed that PRABHATH KIRAN REDDY S/O. M. VENKATA REDDY, aged about 53 years, Occ: Business, R/o. Flat No.402, Plot No.152, Nithya Apartments, Sector 2A, Alkapur, Puppalaguda, Rajendranagar Mandal, Ranga Reddy District, has approached the Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad, by putting his documents by way of mortgage in respect of the Schedule of Property to secure the future Liability towards the Loan amount. If any person or persons having any objections, Right, claim, title, interest over the Schedule of Property, shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to PRABHATH KIRAN REDDY S/O. M. VENKATA REDDY, and no claim or objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Piece and Parcel of Semi-Finished House on Plot No.14 Northern Part, admeasuring 134 Sq.Yds, having built-up area 745 Sft in Stilt Floor for Parking, 745 Sft in First Floor, 745 Sft in Second Floor, total built-up area 2235 Sft with RCC Roof, in Sy.No.100 Part, Situated at Ward No.4, Block No.9, "SWATHI REIDENCY", Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Under GHMC, Hayathnagar Circle, Ranga Reddy District, and bounded by:

NORTH: Plot No.13
SOUTH: Plot No.14 Southern Part
EAST: 30' Wide Road
WEST: Part of Sy.No.100

Sd/-
**R. VENKATESHWAR RAO**
ADVOCATE
8-5-39, Ramalayam, Kukatpally, Hyderabad.


# రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి.

**-అనుమతులు లేని అకాడమీలపై చర్యలు తీసుకోవాలి**

**-విలేకరుల సమావేశంలోజార్జి రెడ్డి పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరరావు**

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), పిబ్రవరి 11:పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ను పూర్తి స్థాయిలో తక్షణమే విడుదల చేయాలనీ ,ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని లిజార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించని కారణంగా విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా విద్యా రంగ సమస్యలు పరిష్కారానికి చొరవ తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తుందని అన్నారు. విద్యా కమిషన్ లు, ఇతర కమిటీలు శోకేజులు మాదిరిగా మారాయని ఎద్దేవా చేశారు. గత ఆరునెలల కాలంలో డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహించాయని, మళ్ళీ నిర్వహిస్తామని అంటున్నారని గుర్తు చేశారు. తక్షణమే ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వారి సమస్యను పరిష్కరించి , విద్యార్థులకు న్యాయం చేయాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రజల చిరకాల వాంఛ గా మారిన ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు పై ప్రకటన చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జిల్లా మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న




మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర ముఖ్యమంత్రి తో స్పష్టమైన ప్రకటన చెప్పించాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై, కోచింగ్ సెంటర్, అకాడమీలపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఉన్నత అధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పై అంశాలపై జార్జిరెడ్డి పి డి ఎస్ యు దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మందా సురేష్, సహాయ కార్యదర్శి సి.ఎచ్.అజయ్, నాయకులు శ్యామల, కైఫ్, ఇందు, శ్రావణి, అనిత, నాగరాజు,రాజేష్, గోపి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-రక్తంతో గీసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దయాకర్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించిన అభిమాని**





ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఫిబ్రవరి 11: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. సోమవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా దయాకర్ రెడ్డి జన్మ దిన వేడుకలు నిర్వహించారు. పొంగులేటి వీరాభిమాని సమీరా ఆమె రక్తంతో గీసిన చిత్రపటాన్ని దయాకర్ రెడ్డి కి బహుకరించింది. అభిమానులు, సన్నిహితుల మధ్య దయాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. జన్మదిన వేడుకలకు హాజరైన పలువురు సన్నిహితులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, టెలికం అడ్వైజరీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, తుళ్లూరు లక్ష్మీనరసయ్య, కన్నేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్డుతో వస్తున్న గులాబీ నేత

మెదక్, ఫిబ్రవరి 11, బీసీ కులగణన అంశాన్ని అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోందట బీఆర్ఎస్.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ..చట్టపరంగా కుదరకపోతే..పార్టీ పరంగా ఇస్తామంటూ చెప్తోంది. అయితే కులగణన ప్రక్రియనే సరిగ్గా జరలేదని..రీసర్వే చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. బీసీ జనాభాను ఐదున్నరశాతం తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చూపించారని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.ఇదే అంశాన్ని హైలెట్ చేయాలని ఫిక్స్ అయిందట గులాబీ పార్టీ. అందుకే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీ నేతలతో వరుసగా భేటీ అవుతూ..కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను తప్పిందని ఎక్స్‌పోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా కామారెడ్డి వేదికగా బీసీ సభ నిర్వహించి..సమరం శంఖం పూరించబోతుందట. ఈ సభకు గులాబీ దళపతి కేసీఆర్ హాజరు కాబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కులగణనతో తమకు ఎంతో మైలేజ్ వస్తుందని హస్తం పార్టీ నేతలు భావిస్తే.. అంతా తప్పుల తడక అని ప్రతిపక్షాలతో పాటు బీసీ సంఘాలు గళమెత్తుతున్నాయి. దీంతో రాజకీయమంతా బీసీ జనాభా చుట్టే తిరుగుతోంది. కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశాలు ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బీసీ కులగణను పొలిటికల్ ఎజెండాగా మార్చుకుంటుంది.కులగణన సర్వే రిపోర్ట్ ఓ చిత్తు కాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని రేవంత్ సర్కార్‌ను కార్నర్ చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ బీసీ నేతలతో సమావేశమై చర్చించారు. కులగణనపై సాకులు చెప్పొద్దని..రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.అయితే ఇన్నాళు సైలెంట్‌గా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గమనిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..బీసీ కులగణన అంశంతోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. అదే కామారెడ్డి వేదికగా బీసీ రిజర్వేషన్లు, కులగణన అంశంపై పోరు మొదలు పెట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. ఈ నెలాఖరులో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది

# 18 బీసీ రిజర్వేషన్ ఆధారంగా పంచాయితీలు

నల్గొండ ఫిబ్రవరి 11

తెలంగాణ సర్కార్ కు డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదకి పంపంది. బీసీ కమిషన్ చైర్మన్ 700 పేజీలతో నివేదిక అందజేశారు. సంబంధించిన రిపోర్టును బీసీ సంక్షేమ శాఖకు పంపనున్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. గ్రామం ఒక యూనిట్ గా వార్డు సభ్యుల రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని నివేదకలో పేర్కొంది. అలాగే మండలం ఒక యూనిట్ గా ఎంపీటీసీ రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని తెలిపింది. జిల్లాను ఒక యూనిట్ గా జెడ్పీటీసీల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లుగా రిపోర్టులో పేర్కొంది. రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకుని.. జడ్పీ చైర్మన్ రిజర్వేషన్ ను పంచాయతీ రాజ్ శాఖ ఖరారు చేసింది. అసెంబ్లీ సెగ్మంట్లు వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని కమిషన్ సూచించినట్లు తెలుస్తోంది. మొత్తం ఆరు సెగ్మంట్లు రూపంలో డెడికేషన్ కమిషన్ ఇచ్చినట్లు సమాచారం. డెడికేటెడ్ కమిషన్ దాదాపు మూడు నెలలు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు చేసినట్లు తెలుస్తోంది.తెలంగాణలో కులగణన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిషన్ తన రిపోర్టును గవర్నమెంట్ కు అందజేసింది. కమిషన్ చైర్మన్ మాజీ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి రిపోర్టును అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ల కల్పన కోసం రాజకీయంగా వెనుకబడిన వర్గాల(బీసీ-బ్యాక్ వర్డ్ క్లాసెస్) జనాభా లెక్కల సేకరణకు ప్రత్యేకంగా గతేడాది నవంబర్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. మాజీ ఐఏఎస్ ఆఫీసర్ భూసాని వెంకటేశ్వర రావు నేతృత్వంలో ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ను నియమించింది.డెడికేషన్ కమిషన్ ఏడాది కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్ లైన్ చేయడం పూర్తి కాగానే ఆ రిపోర్టును ప్లానింగ్ డిపార్ట్ మెంట్ బీసీ డెడికేటెడ్ కమిషన్ కు అందజేసింది. ఈ డేటా మొత్తాన్ని ఒక్క దగ్గరకు చేర్చి పూర్తి చేసిన డెడికేటెడ్ కమిషన్.. ఈ రోజు సచివాలయంలో సీఎస్ శాంతా కుమారికి కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వర రావు సచివాలయంలో అందజేశారు. సంబంధించిన రిపోర్టును ప్రభుత్వానికి చేరడంతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశం ఓ కొలిక్కి వచ్చి ఎన్నికల దిశగా ప్రభుత్వం ముందడుగు వేసేందుకు కీలకం కాబోతున్నట్లు తెలుస్తోందిడెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా గ్రామ వార్డు నుంచి జడ్పీ చైర్మన్ దాకా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ రిజర్వేషన్లను ఖరారు చేయనుం

# బాధితులకు సాయం అందించండి

విజయవాడ, ఫిబ్రవరి 11


మధ్యప్రదేశ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు తెలుగు యాత్రికులు మృతి చెందారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంగళవారం సెక్రటరీల సమావేశంలో పాల్గొన్న సమయంలో సీఎం చంద్రబాబుకు ఘటనపై అధికారులు సమాచారం ఇచ్చారు. ప్రమాదం జరిగి, హైదరాబాద్ వాసులు మృతిచెందడంతో చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన వాహనం నెంబర్ ఏపీ29 చి 1525 కావడంతో మినీ బస్సు ఏపీకి చెందినదిగా భావించారు. గాయపడిన వారిని సంప్రదించిన పోలీసులు వారిని హైదరాబాద్ వాసులుగా నిర్ధారించారు.తెలంగాణలోని హైదరాబాద్ నుంచి ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు ఓ మినీ బస్సులో కొందరు భక్తులు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ నుంచి భక్తులు తిరిగి వస్తున్న సమయంలో వారు ప్రయాణిస్తున్న మినీ బస్సు ప్రమాదానికి గురైంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, అధికారులతో మాట్లాడి గాయపడిన వారికి అన్ని విధాలుగా సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏడుగురు చనిపోయారని అందిన వార్తపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ ప్రయాణికుల పరిస్థితి, వారికి అందుతున్న సాయంపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

అసలేం జరిగిందంటే..హైదరాబాద్ లోని నాచారానికి చెందిన కొందరు భక్తులు 144 ఏళ్లకు జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో ఏపీ వాసులు పుణ్యస్నానాలు ఆచరించారు. అక్కడి పూజలు చేసిన అనంతరం, పర్యాటక ప్రదేశాలు దర్శించుకుని తెలంగాణకు తిరుగు ప్రయాణమయ్యారు.

# టెస్టుల పేరుతో దోపిడీ...

వరంగల్, ఫిబ్రవరి 11, (న్యూస్ పల్స్)

తెలంగాణలోని పలు ఆస్పత్రుల తీరు రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. కొందరు డాక్టర్లు పేదలను దోపిడీ చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆర్ఎంపీలతో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటున్నారు. అవసరం టెస్టులు చేస్తున్నారు. మందులు అంటగడుతున్నారు.ఇన్నాళ్లు డాక్టర్ల దగ్గరకు వెళ్తే రోగం నయం అయ్యేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వారు చేసే పనులు చూసి రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడుగు పెట్టగానే రకరకాల పరీక్షలు చేయడం, అవసరం లేకున్నా మందులు రాయడం, ఆపరేషన్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారు. దీంతో హెల్త్ కార్డు ఉన్నవారు, డబ్బున్న వారు మాత్రమే ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులు ఎర్పడ్డాయి.పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే.. ఉన్న ఆస్తులు, అవయవాలు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు ప్రైవేట్ డాక్టర్లు కమిషన్లకు కక్కుర్తిపడి అవసరం లేకున్నా.. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు పరీక్షలకు సిఫార్సు చేస్తున్నారు. పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ చేస్తున్నారు. అటు పట్టించుకునే వారు లేక.. డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ.. డబ్బులు లాగేస్తున్నారు. ఉదాహరణకు.. ఒక రోగి ఆర్ఎంపీ దగ్గరకు వెళ్తే.. అతను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. అందుకు సదరు ఆస్పత్రి వారు ఈ ఆర్ఎంపీకి కమిషన్ ఇస్తారు. అక్కడికి వెళ్లాక డాక్టర్ చూసి.. టెస్టులు రాస్తారు. సదరు డయాగ్నస్టిక్ సెంటర్‌కు వెళ్లాలని సూచిస్తారు. ఆ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ఈ డాక్టర్‌కు కమిషన్ ఇస్తారు. వచ్చాక మళ్లీ మందుల పేరుతో బాదేస్తారు. ఇలా ఆర్ఎంపీ దగ్గర్నుంచి మొదలుపెట్టి.. మెడికల్ షాపు వరకు నిలువు దోపిడీ చేస్తున్నారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం.. ప్రతి ఆస్పత్రిలో వైద్యుల ఫీజు, రోగ నిర్ధారణ పరీక్షల ఫీజుల వివరాలు రాసిన బోర్డులు పెట్టాలి. అవి రోగులకు కనిపించేలా ఉండాలి. అలా చేయని ఆసుపత్రులు, క్లినిక్‌లు, స్కానింగ్ కేంద్రాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ అధిక చార్జీల వసూలు కట్టడి అంశం చట్టంలో లేదు. ఇది ప్రైవేట్ ఆస్పత్రులకు వరంగా మారింది.హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి డబ్బుల కోసం మరీ దిగజారిపోయింది. మృతదేహానికి ఏకంగా 2 రోజులు ట్రీట్‌మెంట్ చేశారు. దీనిపై మీడియాలో



కథనాలు రావడంతో.. మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు ఆదేశించారు. దీంతో మదీనాగూడ సిద్ధార్థ ఆస్పత్రిలో అధికారులు తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఇలా ఎన్నో ఆస్పత్రులు పేదలను దోచుకు తింటున్నాయి.

# ఎల్ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

హనుమకొండ ప్రతినిధి (భారత శక్తి) ఫిబ్రవరి 11: ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఐసీఈయూ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు కార్యాలయం ముందు "లంచ్ అవర్ దేమాన్స్ట్రేషన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఐ.సి.ఈ యూ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కామ్రేడ్ బి.శ్రీహరి మాట్లాడుతూ ఎల్ఐసిలో పదవీ విరమణ చేసే ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని,అదే రీతిలో ఎల్ఐసిలో ఉద్యోగాల నియామాకాల ప్రక్రియ జరగడం లేదన్నారు. పెరుగుతున్న పోటీని తట్టుకోవాలంటే ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఎల్ఐసి లో వెంటనే మూడు,నాలుగు క్యాడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎల్ఐసి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ పోటీ ప్రపంచంలోనే కస్టమర్ల ఆశలకు అనుగుణంగా పనిచేయడానికి వీలవుతుందన్నారు. అదేవిధంగా ఏ.ఐ.ఐ.ఈ.ఏ.1951 లో కార్మిక సంఘంగా ఆవిర్భవించి, ఎల్ఐసి పటిష్టతకై అహర్నిశలు పోరాడుతూ,ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పాటుపడుతున్న ఏ.ఐ.ఐ.ఈ.ఏను గుర్తింపు సంఘంగా ఎల్ఐసి యాజమాన్యం గుర్తించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం వరంగల్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం.సుబ్రమణియన్ ను కలిసి,ఏ.ఐ.ఐ.ఈ.ఏ ప్రధాన డిమాండ్ లు అయినటువంటి క్లాస్ త్రీ అండ్ ఫోర్ క్యాడర్లలో రిక్రూట్మెంట్ వెంటనే చేపట్టడం గురించి వివరించడం జరిగిందన్నారు. అలాగే ఎల్ఐసిలో సత్వరమే ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఎల్ఐసిలో గుర్తింపు నివ్వాలని పేర్కొంటూ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు. కేంద్రస్థాయి యాజమాన్యానికి ఇట్టి వినతిని చేరవేయవలసిందిగా ఐ.సి.ఈ.యూ.వరంగల్ డివిజన్ నాయకత్వం సీనియర్ డివిజనల్ మేనేజర్ ను అభ్యర్థించనైనది. ఈ కార్యక్రమంలో ఐ.సి.ఈ.యూ.వరంగల్ డివిజన్,జాయింట్ సెక్రటరీలు కామ్రేడ్ కె.నాగభూషణం, కామ్రేడ్ ఏ.చంద్రశేఖర్,డివో బేస్ యూనిట్ ప్రెసిడెంట్, కామ్రేడ్ సంధ్యారాణి,కామ్రేడ్ కళ్యాణి,కవిత,రవిరాజ్, పద్మజ,సుమ,స్వరూపారాణి, వెంకటరమణ,వెూడం వెంకటేశ్వర్లు,పాపిరెడ్డి,శీలం యాదగిరి,కామ్రేడ్ శ్యాంసుందర్,ఇతర సీనియర్ కామ్రేడ్స్ పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక నిల్వలపై కొరడా ఝులిపించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11: నిర్మల్ పట్టణంలో జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల స్వయంగా అక్రమంగా ఉంచిన ఇసుక నిల్వలపై ఆకస్మికంగా గాజుల్ పెట్, రాంనగర్, మంజులపూర్ ప్రాంతాల్లో తిరిగి సీజ్ చేయటం జరిగింది. ఇట్టి తనిఖీల్లో ఎస్పి తో పాటు నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనా, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, అర్బన్ తహసిల్దార్ రాజు, పోలీస్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ టీం, స్పెషల్ టాస్క్ ఫోర్సెస్ లను ఏర్పాటు చేశామని, అనుమతులు లేకుండా జిల్లాలో వేర్వేరు ప్రాంతాలనుండి ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విశ్వసనీయమైన సమాచారంతో 17 ఇసుక రీచ్ లు మరియు 35 ఇసుక నిల్వలను ఉన్నాయని సమాచారం ఉంది అని తెలియజేసారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో, బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్ సిబ్బందితో ఆన్లైన్ మీటింగ్ ఏర్పాటు చేసి అందరికీ ఇట్టి అక్రమ నిల్వలపై సూచనలు ఇవ్వటం జరిగింది.

జిల్లాలోని గోదావరి, స్వర్ణ వాగు, శుద్ధ వాగు , పరిసర ప్రాంతాల్లో నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలిసింది కాబట్టి అట్టి ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించే పోలీస్ సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. అన్ని ప్రాంతాల్లో తిరిగి ఇసుక అక్రమ నిల్వలు టానికి చేసి రెవిన్యూ అధికారుల సహకారంతో సీజ్ చేయాలని తెలియజేసారు. ఇసుక రీచ్ లనుండి ఎవరు అనుమతులు లేకుండా ఇసుక తరలించకుండ చూడాలన్నారు. ఈ ఆన్లైన్ మీటింగ్ లో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోడిన కొద్దీ బయటకు వస్తున్న పీడీఎస్ రైస్ దందా!

## -ధర్మాబాద్లో స్థావరంపై జిల్లా పోలీసుల దాడి..

## -లక్ష్మణచాంద రైస్మిల్కు తరలిస్తున్నట్లు గుర్తింపు

## -వడ్లు తరలిస్తున్న రెండు మిల్లులపై కేసు



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11: నిర్మల్ జిల్లా భైంసాలో పీడీఎస్ రైస్ దందా కేసు వివరాలు ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. ధర్మాబాద్ నుంచి తరలిస్తూ భైంసాలో పట్టుబడిన పీడీఎస్ బియ్యం ఘటనలో ఒకే దెబ్బకు రెండుపిట్టలు అన్నట్లు.. అటు పీడీఎస్ రాకెట్ తోపాటు ఇటు రైస్ మిల్లుకు ఉన్న లింక్ బయటప డింది. కేసు విచారణలో పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది. ధర్మాబాద్కు చెందిన ఒకరు జిల్లా లో ఏజెంట్ల నుంచి బియ్యం సేకరించి, తిరిగి జిల్లాకే సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. పెద్దమొత్తంలో లారీలో బియ్యం తరలిస్తూ పట్టుబడడంతో దందాపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఆమె ఆదేశా లతో భైంసా ఏఎస్పీ అవినాష్కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా నిర్మల్ ఏఎస్పీ రాజే శ్మీనాతో కలిసి ధర్మాబాద్లోని స్థావరంపై దాడి చేయగా, పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.ఓ ప్రమాదం పీడీఎస్ బియ్యం దందా గుట్టు రట్టు చేసింది. బియ్యం అక్రమ రవాణా కేసు లో పోలీసులు దర్యాప్తు చేయగా, రైస్మిల్కు ఉన్న లింకు బయటపడింది. దీంతో సదరు మిల్లుపై దాడిచేయగా, అప్పటికే మిల్లు నుంచి తరలించేందుకు సిద్ధంగా ఉన్న రెండు లారీల ధాన్యం గుర్తించారు. ఒక్క ప్రమాదంతో ఇటు పీడీఎస్ దందా, మరోవైపు వడ్ల అక్రమ రవాణా డొంక కదిలింది.

పీడీఎస్ బియ్యం రైస్ మిల్లుకు...

పీడీఎస్ బియ్యం పట్టుబడిన ఘటనలో ఎస్పీ జానకీ షర్మిల ప్రత్యేక దృష్టి సారించి రాకెట్ ఛేదించారు. అంతేగాక, టాస్క్ఫోర్స్ రాష్ట్ర అధికారులు సైతం రెండురోజులుగా జిల్లాలోనే తనిఖీలు చేపడుతు న్నారు. లక్ష్మణచాందలో రెండు రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. మహారాష్ట్రలోని ధర్మాబాద్ కేంద్రంగా సాగుతున్న పీడీఎస్ బియ్యం దందా గుట్టురట్టు చేసినట్లు ఎస్పీ డాక్టర్ జానకీషర్మిల తెలిపారు. భైంసా పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వివ రాలు వెల్లడించారు. ధర్మాబాద్కు చెందిన రవూఫ్ అనే వ్యక్తి ఈనెల 8న ధర్మాబాద్ నుంచి లక్ష్మణచాం దలోని ఓ రైసిమిల్కు 36 టన్నుల పీడీఎస్ బియ్యం లోడ్తో లారీ పంపించాడు. లారీ భైంసా పట్టణం లోకి చేరుకోగానే, నిర్మల్ చౌరస్తా వద్ద ఓ కారును ఢీకొంది. ఈ ఘటనతో సదరు లారీలో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బియ్యం స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ అవినాష్ కుమార్ ప్రత్యేకం గా దర్యాప్తు జరిపారు. ఇందులో భాగంగా నిర్మల్ ఏఎస్పీ రాజేశ్ మీనా తో కలిసి మహారాష్ట్రలోని నాందేడ్ పోలీసుల సహకారంతో ధర్మాబాద్లో పీడీఎస్ రైస్ రాకెట్ స్థావరంపై దాడి చేశారు. జిల్లా నుంచి ధర్మాబాద్లోని సదరు స్థావరానికి తరలిస్తున్న మరో 6 టన్నుల బియ్యం బిద్రెల్లి వద్ద పట్టుకు న్నారు. లక్ష్మణచాందలోని రైస్ మిల్లులో తనిఖీ చేయ గా, అప్పటికే అక్కడ రెండు ట్రక్కుల్లో ధాన్యం తర లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించి, సివిల్ సప్ల య్ అధికారులకు సమాచారమిచ్చినట్లు పేర్కొ న్నారు. ఈ మేరకు కొన్ని కీలకమైన రికార్డులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేశామని, కీలక నిందితుడు రవూఫ్ పరారీలో ఉన్నాడని వెల్లడించారు. జిల్లాలో పీడీఎస్ బియ్యం దందా ఓ నెట్వర్క్ పనిచేస్తోందని, జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి ఏజెంట్ల ద్వారా బియ్యం సేకరించి రవూఫ్ లాంటివారు వాటిని రైసిమిల్లు లకు పంపుతున్నట్లు గుర్తించామన్నారు. రైస్ మిల్లర్లు. ఏజెంట్లు, ఇతరుల ప్రమేయం ఉన్నట్లు ప్రాథ మికంగా అంచనా వేసినట్లు తెలిపారు. సమావేశం లో ఏఎస్పీలు అవినాష్ కుమార్, రాజేశ్ మీనా ఉన్నారు. కేసు విచారణలో చురుగ్గా పనిచేసిన ముధోల్ సీఐతోపాటు ఎస్సైలు అశోక్, గణేశ్, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు భీమేశ్, గగన్, విపుల్, తాహెర్, రాము, మురళి, శివ, అబుబాకర్, అం బాదాస్, అలీంను ఎస్పీ అభినందించారు.

పీడీఎస్ వ్యాపారుల గుండెల్లో రైలు పరుగెడుతుంది..

మిల్లర్లపై కేసు నమోదు చేయడంతో కొండకు రైస్ మిల్లర్ల గుండెల్లో గుబులు మొదలైంది. ఓవైపు పోలీసులు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణపై దృష్టి పెట్టడం, మరోవైపు మిల్లుల్లో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలతో ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా బియ్యం అందిస్తోంది. అయితే, చాలామంది వీటిని తినలేక అమ్ముకుంటున్నారు. దీంతో బియ్యం దందా నిర్వహకులు ఏజెంట్లతో గ్రామాల్లో లబ్దిదారుల నుంచి బియ్యం సేకరించి, మహారాష్ట్రకు తరలించి విక్రయించేవారు. ఇలా సేకరించిన బియ్యంను పెద్దమొత్తంలో పోగు చేసి, వాటిని సన్నబియ్యంగా మార్చి ప్రత్యేక సంచుల్లో ప్యాక్ చేసి జిల్లాకు తరలించి విక్ర యిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా లోని కొన్ని రైస్ మిల్లులకు సైతం సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నారు.

# ఘనంగా సాహితి జూనియర్ కళాశాల 9వ వార్షికోత్సవ వేడుకలు







ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఫిబ్రవరి 11: స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 9వ వార్షికోత్సవం శనివారం ఐ ఎం ఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కే.రవిబాబు మరియు మెంటెర్ సింహచలం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. కె.రవిబాబు మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్చ రర్స్, యాజమాన్యం పాటుపడాలని, సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణముగా అదునాతన పద్ధతులను అవలంభించి విద్యా బుద్ధులు నేర్పాలి అని చూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యా ర్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని తల్లిదండ్రులను మోసం చేయద్దు అని వారి కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలి అని అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని మొబైల్ ఫోన్ అనే మహమ్మారి నుండి బయటకు రావాలి అని, బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథి చేతులమీదుగా మేమోంటో లను బహుకరించటం జరిగింది. కాలేజీలో సీనియర్ వాణిజ్య శాస్త్రం లెక్చరర్ అయిన పద్మారావును అదిదుల చేతులమీదగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి %డ% కరీస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ %డ% డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


# పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా చప్పిడి సావిత్రి నియామకం

## దళిత మహిళను మూడోసారి పట్టణ అధ్యక్షురాలిగా నియమించి గౌరవించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 11:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయిని గూడెం గ్రామానికి చెందిన చప్పిడి సావిత్రి రెండోసారి ఎన్నికయ్యారు. జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షురాలిగా చప్పిడి సావిత్రిని నియమిస్తున్నట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ప్రకటించారు. హైదరాబాద్ గాంధీ భవన్లో సోమవారం సమావేశమైన మహిళా కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబ, అధ్యక్షురాలు సునీతా రావు మరియు జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావులు చప్పిడి సావిత్రికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చప్పిడి సావిత్రి మాట్లాడుతూ ఒక దళిత మహిళకు మూడోసారి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలిగా గుర్తింపు నివ్వడం తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్ పర్సన్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిల గొప్పతనానికి నిదర్శనమని తెలుపుతూ వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు మరియు జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ ధీన్ దయాళ్ ఉపాద్యాయ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 11: జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ ధీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ లు ప్రవీణ్, నరేందర్, బీజేపీ నాయకులు సురేష్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల చేతులకు కాళ్లకు బెడిలేసి ఉగ్రవాదుల్లాగా తిరిగి పంపిస్తున్న రోనాల్డ్ ట్రంప్ నిర్ణయం సరైంది కాదు:శీతల రోషపతి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 11:ఎన్నో ఆశలతో ఆస్తులు అమ్ముకొని అమెరికా వెళ్తే భారతీయుల చేతులకు కాళ్లకు బెడిలేసి ఉగ్రవాదుల్లాగా తిరిగి పంపిస్తున్న రోనాల్డ్ ట్రంప్ నిర్ణయం సరైంది కాదని,ఇది ప్రపంచమంతా వీక్షిస్తుందని భారత ప్రధాని మోదీ స్పందించకపోవడం దురదృష్టకరమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆరోపించారు. హుజూర్నగర్ లో రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చర్చిస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాకు బతుకుదెరువు కోసం వెళ్లిన వేలాదిమంది భారతీయుల్ని మోదీ ప్రభుత్వం కాపాడాలని, అవసరమైతే భారత్ నుండి విమానాలు పంపి భారతీయులని స్వదేశానికి క్షేమంగా తీసుకురావాలని కోరారు. మళ్లీ బ్రిటిష్ సామ్రాజ్యం అరాచకాలు ప్రస్తుతం గుర్తుకొచ్చేలా పరిపాలన కొనసాగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్ ఘడ్ లో నక్సలైట్ పేరుతో ఆదివాసులను దారుణంగా ఊచ కోత కోయటం సరి అయింది కాదని నిజంగా నక్సల్స్ ను చట్టపరంగా శిక్షలు పడేటట్టు చూడాలని ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వారిని దారుణంగా చంపటం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండె పోయిన వెంకన్న యాదవ్ కంకనాల రామయ్య శ్రీను గణేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (భారతశక్తి) : విద్యుత్తు మరమ్మతులలో భాగంగా ములుగు పట్టణంలో నేడు కరెంటు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ములుగు లోని జూనియర్ కళాశాల, ఫైర్ స్టేషన్ బండారుపల్లి రోడ్డు, కలెక్టర్ కార్యాలయం రోడ్డు, డి ఎం హెచ్ ఓ కార్యాలయం,కృష్ణ కాలనీ, ఎస్పీ కార్యాలయం అరవింద పాఠశాల పరిసర ప్రాంతాలలో విద్యుత్తు మరమ్మత్తులు నిర్వహించనున్నారు. విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలి: జిల్లా కలెక్టర్




ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (భారత శక్తి) : ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉ ంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు.

నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉ ంటుందని అన్నారు.

నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉ పయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉ పసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల అధ్యక్షుడు బుస్స సురేష్ అధ్యక్షతన గజ్యానాయక్ తండాలో ఎన్నికల సన్నాహక సమావేశం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 11: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండాలో మండల ఎమ్మెల్సి ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు బుస్స సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి కార్యకర్త బీజేపీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి, ఉపాద్యాయ అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా మండలంలోని ప్రతి ఓటరును అభ్యర్థించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వ్యతిరేక విధానాలు , గత ఎన్నికల సమయంలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన మాట తప్పడం, నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం వంటి అంశాలు ఓటర్లకు వివరించి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరాలని అన్నారు.

# అధికారుల సూచనలు భక్తులు పాటించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (భారత శక్తి) : నేటి (బుధవారం) నుండి ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరకు అన్ని జాతర ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి, వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా ఎస్.ఎస్.తాడువాయి మండలం మేడారం గ్రామంలో జరుగనున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగిందని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో భక్తులు జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు చేయడం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి, ఐలాపూర్ గ్రామాలలో జరుగనున్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 11: గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణ తరగతుల్లో వివరించిన ప్రతీ అంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదువుకుని ఎన్నికల మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు . ఏమైనా సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. నామినేషన్లు, స్క్రూటినీ, అప్పీలు వంటివాటికోసం సమయ పాలనను పక్కాగా పాటించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షరమాల క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్స్ నాగరాజు, సురేందర్, శ్రీనివాస్ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# పదోన్నతి పాటు బాధ్యతను కూడా పెరుగుతాయి: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



రీతిలో వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ (ప్రతినిధి భారత శక్తి) ఫిబ్రవరి 11: పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ. ఎస్. ఐగా విధులు ఎస్. ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు బంగం కలిగించే

# భూ సంబందిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11: మంగళవారం నిర్మల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకై ఏర్పాటు చేసిన 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రెవెన్యూ, పోలీసు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీసు అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా భూ సమస్యలకు సంబంధించి అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పలు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే అవసరమైన చోట హద్దులు గుర్తించుటకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో వెళ్లి భూ హద్దులను గుర్తించాలన్నారు. పోలీసు శాఖతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై ఫిర్యాదులను అందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో డిజిటల్ క్రాప్ సర్వే.



మందమర్రి, ఫిబ్రవరి 11(భారత శక్తి):మందమర్రి మండలంలో ప్రస్తుత యాసంగికి అత్యధిక సాగు విస్తీర్ణం కలిగిన రెండు రెవెన్యూ గ్రామాలైన మందమర్రి, తిమ్మాపూర్ గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే విధానం ద్వారా పంటల నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు.

ఈ సందర్భంగా ఏఈఓ ముత్యం తిరుపతి,డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా ఎంపిక చేయబడిన గ్రామాల్లో ప్రతి సర్వే నెంబరు,ప్రతి సర్వే సబ్ డివిజన్ నెంబర్ల వారీగా పంటల సాగు విస్తీర్ణాన్ని,పంట రకం,సాగు విధానం,నీటి వసతి తదితర వివరాలను పంట క్షేత్రాల వద్దకు వెళ్లి పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని,ఈ విదంగా సేకరించిన వివరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేకంగా రూపొందించిన ఏఈఓ లాగర్ ఆప్ నందు పొందుపరచుట జరుగుతుందని తెలిపారు.ఈ డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా సేకరించిన పంటల గణాంకాలు పంటల సాగు వివరాలతో పాటు,పంటల దిగుబడులను ఖచ్చితంగా అంచనా వేయుటకు,పంట కొనుగోలు అంచనాకు,పంటల బీమా అమలుకు,ప్రకృతి వైపరీత్యాల ద్వారా పంట నష్టం వాటిల్లినప్పుడు ఖచ్చితమైన అంచనాకు ఉ పయోగపడుతుందని కావున రైతులు డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలని తెలిపారు.ఇప్పటి వరకు దాదాపుగా 2000 ఎకరాల్లో సర్వే పూర్తయిందని తెలిపారు.

# అనుమతులు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి: విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్

మంచిర్యాల, ఫిబ్రవరి 11(భారత శక్తి): అనుమతులేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లా శ్రీనివాస గార్డెన్ దగ్గర లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా బన్సల్ ఇంటర్ కార్పొరేట్ కళాశాల దే %ం% రెసిడెన్షియల్ ఏసీ క్యాంపస్ అని ఏర్పాటు చేసి వారికి ఇష్టం వచ్చినట్లుగా కొంత మంది టెలీకాలర్స్ ను పెట్టుకొని తమ దందాను కొనసాగిస్తున్నారు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల సమాచారం సేకరించి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఫోన్ చేస్తూ వారిని మభ్యపెడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పిఆర్ఓలను పెట్టుకొని అడ్మిషన్లకు తిప్పుతు ఐఐటీ నీట్ ల పేరుతో లక్షల్లో ఫీజులు దండుకోవడానికి సిద్ధమయ్యారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీలు పెట్టడం జరిగింది పై విషయం పై మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కానీ బన్సల్ కార్పొరేట్ కళాశాల ఇస్తున్న లావాదేవీలకు లాలుచబడి ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు.కావున ఇలాంటివి పునరావృతం కాకుండా తక్షణమే విచారణ జరిపించి వారి పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన ఆ యొక్క కళాశాలకు అనుమతులు ఇవ్వకుండా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేపించాలని అన్నారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. బుమ్రా ఔట్? ఆ ఇద్దరికీ చోటు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమరం ఆరంభానికి మరికొన్ని రోజులే మిగిలిఉంది. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీ మరో వారం రోజుల్లో మొదలవనుంది. ఇప్పటికే అన్ని దేశాలు జట్లను ప్రకటించాయి. జట్టులో మార్పులు, చేర్పులకు మంగళవారంతో గడువు ముగియనుంది. వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరంగా ఉన్న భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో ఉంటాడా? లేదా అనే దానిపై బీసీసీఐ నేడు (మంగళవారం) నిర్ణయం తీసుకోనుంది.



బుమ్రాను తప్పిస్తే..

ఆస్ట్రేలియా పర్యటన చివర్లో వెన్నునొప్పితో ఇబ్బందిపడిన బుమ్రా.. అప్పట్నుంచి ఆటకు దూరంగా ఉన్నాడు. అహ్మదాబాద్‌లో ఇంగ్లాండ్‌తో మూడో వన్డేలో బుమ్రా ఆడి ఫిట్‌నెస్‌ను చాటుకొనే ప్రయత్నం చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ, బుమ్రా బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కి పరిమితమవడంతో అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ బుమ్రాను తప్పిస్తే అతని స్థానంలో ఇటీవల ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో అరంగేట్రం చేసిన యువపేసర్ హర్షిత్ రాణా )ను జట్టులోకి తీసుకునే అవకాశముంది. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి వన్డేలో హర్షిత్ ఆకట్టుకున్నాడు. ఏడు ఓవర్లు బౌలింగ్ చేసి 53 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఒక ఓవర్ మెయిడిన్. కటక్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో హర్షిత్ 9 ఓవర్లు వేసి 62 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ఏదేమైనా బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైతే భారత్‌కు అది గట్టి దెబ్బే.

ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో అరంగేట్రం చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ని ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసే అవకాశాలున్నాయి. అతను ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో అదరగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచి వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరుణ్ తన తొలి వన్డేలో 10 ఓవర్లు వేసి 54 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. చక్రవర్తిని జట్టులోకి తీసుకుంటే కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లలో ఒకరిని పక్కనపెట్టాలి. అయితే, కుల్‌దీప్ జట్టులో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే జట్టులో ఉన్న ఏకైక మణికట్టు స్పిన్నర్ అతనే. ఫిబ్రవరి 11 తర్వాత కూడా ఐసీసీ సాంకేతిక కమిటీ అనుమతితో జట్టులో మార్పులు చేసుకోవడానికి వీలుంది. దీంతో సెలక్టర్లు బుమ్రా, వాషింగ్టన్ సుందర్‌లను ట్రావెలింగ్ రిజర్వ్‌లుగా ఎంపిక చేసే అవకాశాలు లేకపోలేదు.

# భారీ రికార్డుకు చేరువలో రోహిత్.. మరో 13 పరుగులు చేస్తే దిగ్గజాలను దాటేస్తాడు

: టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ (%=శీష్ట్రథ్ రాష్ట్రుతీమ్ఖు%) భారీ రికార్డుకు చేరువలో ఉన్నాడు. అతను మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 11,000 పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. సచిన్, రికీ పాంటింగ్, సౌరభ్ గంగూలీ, జాక్వెస్ కలిస్ వంటి దిగ్గజాల కంటే వేగంగా 11 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ నిలుస్తాడు. ఈ అరుదైన జాబితాలో విరాట్ కోహ్లి ) అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లి 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్‌ల్లో 10,987 రన్స్ చేశాడు. ఇంగ్లాండ్‌తో బుధవారం జరిగే మూడో వన్డేలో రోహిత్ ఈ భారీ రికార్డును సాధించే అవకాశముంది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్ (119బీ 90 బంతుల్లో) శతకం బాది ఫామ్‌లోకి వచ్చిన సంగతి తెలిసిందే. హిట్‌మ్యాన్‌కిది వన్డేల్లో 32వ సెంచరీ కాగా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 49వ శతకం. రోహిత్ మరో సెంచరీ చేస్తే సచిన్ తెందూల్కర్ (100), విరాట్ కోహ్లి (81) తర్వాత 50 సెంచరీలు చేసిన మూడో భారత ఆటగాడిగా రికార్డుల్లోకెక్కుతాడు.



వన్డేల్లో అత్యంత వేగంగా 11,000 పరుగులు చేసిన ఆటగాళ్లు

విరాట్ కోహ్లి (భారత్) - 222 ఇన్నింగ్స్‌ల్లో

సచిన్ టెండూల్కర్ (భారత్) - 276 ఇన్నింగ్స్‌ల్లో

రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా) - 286 ఇన్నింగ్స్‌ల్లో

సౌరభ్ గంగూలీ (భారత్) - 288 ఇన్నింగ్స్‌ల్లో

జాక్వెస్ కలిస్ (దక్షిణాఫ్రికా) %-% 293 ఇన్నింగ్స్‌ల్లో

కుమార సంగక్కర (శ్రీలంక) - 318 ఇన్నింగ్స్‌ల్లో

ఇంజామామ్ ఉల్ హక్ (పాకిస్థాన్) - 324 ఇన్నింగ్స్‌ల్లో

సనత్ జయసూర్య (శ్రీలంక) -354 ఇన్నింగ్స్‌ల్లో

మహేల జయవర్దెనె (శ్రీలంక) - 368 ఇన్నింగ్స్‌ల్లో

# ఇంగ్లాండ్‌తో మూడో వన్డే.. క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన భారత్.. తుది జట్టులో 4 మార్పులు

ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌ను 4-1 కైవసం చేసుకున్న టీమ్ఇండియా.. మూడు వన్డేల సిరీస్‌ను ( క్లీన్‌స్వీప్ చేయడంపై కన్నేసింది. మొదటి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరు మీదున్న భారత జట్టు ( మూడో వన్డేలోనూ విజయం సాధించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగాలని భావిస్తోంది. అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం టీమ్ఇండియా తుది జట్టులో పలు మార్పులు చేసి బెంచ్ బలాన్ని పరీక్షించాలనుకుంటోంది. సిరీస్‌లో ఇప్పటివరకు ఆడని వికెట్‌కీపర్ రిషభ్ పంత్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి.



తొలి వన్డేలో ఆడిన మణికట్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ అహ్మదాబాద్‌లో ఆడే అవకాశాలున్నాయి. వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్ స్థానాన్ని పంత్, షమి ప్లేస్‌ని అర్ష్‌దీప్ భర్తీ చేసే ఛాన్స్ ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో రాణించిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాకు విశ్రాంతి ఇచ్చి వారి స్థానంలో కుల్‌దీప్, సుందర్‌ను తుది జట్టులోకి తీసుకోవచ్చు. నాగ్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌తో వన్డేల్లోకి అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ మూడో వన్డేలో బెంచ్‌కే పరిమితమయ్యే ఛాన్స్ ఉంది. స్టార్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. విరాట్ కోహ్లి కూడా అహ్మదాబాద్ వన్డేతో ఫామ్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. నరేంద్రమోదీ స్టేడియంలో భారత్ చివరి వన్డే మ్యాచ్ నవంబర్ 19, 2023న ఆడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడోసారి విశ్వవిజేతగా నిలిచే అవకాశాన్ని చేజార్చుకుంది.

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.


# ఇంగ్లాండ్‌తో మూడో వన్డే.. క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన భారత్.. తుది జట్టులో 4 మార్పులు

ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌ను 4-1 కైవసం చేసుకున్న టీమ్ఇండియా.. మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడంపై కన్నేసింది. మొదటి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరు మీదున్న భారత జట్టు మూడో వన్డేలోనూ విజయం సాధించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఛాంపియన్స్ ట్రోఫీ ( బరిలోకి దిగాలని భావిస్తోంది. అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం టీమ్ఇండియా తుది జట్టులో పలు మార్పులు చేసి బెంచ్ బలాన్ని పరీక్షించాలనుకుంటోంది. సిరీస్‌లో ఇప్పటివరకు ఆడని వికెట్‌కీపర్ రిషభ్ పంత్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి.



తొలి వన్డేలో ఆడిన మణికట్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ అహ్మదాబాద్‌లో ఆడే అవకాశాలున్నాయి. వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్ స్థానాన్ని పంత్, షమి ప్లేస్‌ని అర్ష్‌దీప్ భర్తీ చేసే ఛాన్స్ ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో రాణించిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాకు విశ్రాంతి ఇచ్చి వారి స్థానంలో కుల్‌దీప్, సుందర్‌ను తుది జట్టులోకి తీసుకోవచ్చు. నాగ్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌తో వన్డేల్లోకి అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ మూడో వన్డేలో బెంచ్‌కే పరిమితమయ్యే ఛాన్స్ ఉంది. స్టార్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. విరాట్ కోహ్లి కూడా అహ్మదాబాద్ వన్డేతో ఫామ్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. నరేంద్రమోదీ స్టేడియంలో భారత్ చివరి వన్డే మ్యాచ్ నవంబర్ 19, 2023న ఆడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడోసారి విశ్వవిజేతగా నిలిచే అవకాశాన్ని చేజార్చుకుంది.

ఇంగ్లాండ్‌తో మూడో వన్డే.. భారత్ తుది జట్టు (అంచనా)

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.


# సైబర్ నేరగాళ్లకు రివర్స్ పంచ్.. అలా తప్పించుకున్నా: సంజయ్ మంజ్రేకర్

ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు ( విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా తెలిసినవారిలా నటిస్తూ అవతలి వారి నుంచి అధిక మొత్తంలో సొమ్ము లాగుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని జాగ్రత్తలు చెబుతున్నా కొందరు మాత్రం కేటుగాళ్ల వలలో చిక్కుతున్నారు. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ( వీరి బారి నుంచి చాలా తెలివిగా తప్పించుకున్నారట. తన అనుభవాన్ని ఆయన 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వివరించారు. ''పరిచయమున్న ఒక వ్యక్తి రూ.25 వేలు అవసరమున్నాయంటూ వాట్సప్‌లో మెసేజ్ చేశారు. అయితే.. అతడి ఫోన్ హ్యాక్ అయిన విషయం నాకు ముందే తెలిసింది. ఇదంతా సైబర్ నేరగాళ్ల పనేనని అర్థమైంది. దీంతో పేమెంట్ ఎలా చేయాలి అని అడిగా. అప్పుడు అతడు గూగుల్‌పే చేయమంటూ ఒక నంబర్ పంపించాడు. డబ్బు పంపాక అందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్ కూడా తనకు పంపాలని కోరాడు. అయితే.. రూ. 25 వేలు కాకుండా రూ. 25 లక్షలు పంపమంటారా..?" అని మంజ్రేకర్ రివర్స్ పంచ్ ఇచ్చారు. అలా అనేసరికి అవతలి వ్యక్తి నుంచి మెసేజ్‌లు ఆగిపోయాయని తెలిపారు. మంజ్రేకర్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'చాలా తెలివిగా పంచ్ ఇచ్చారు సర్' అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. 2024 సర్వే ప్రకారం.. గత మూడేళ్లలో దేశంలోని సగం మంది ఆర్థిక మోసాలకు బలయ్యారు. 47 శాతం మంది ప్రజలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువసార్లు సైబర్ మోసాల బారిన పడ్డారు. ఎక్కువగా యూపీఐ, క్రెడిట్ ద్వారా మోసాలు



జరిగినట్లు తెలిసింది. ఈ మోసాలపై అత్యంత జాగ్రత్తగా ఉండాలంటూ సంబంధిత అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# అంత తేలిక కాలేదు

కటక్: రెండో వన్డేలో సూపర్ సెంచరీతో కెప్టెన్ రోహిత్ పేలవ ఫామ్ నుంచి బయటకి రావడం ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్‌కు శుభసూచకమే. అయితే తిరిగి పరుగుల బాట పట్టే ప్రక్రియ చాలా కష్టమైందని రోహిత్ వ్యాఖ్యానించాడు. ఆదివారం ఇంగ్లాండ్‌పై 90 బంతుల్లోనే 119 పరుగులు చేసిన అతడు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.



"చాలా కాలంగా క్రికెట్ ఆడుతున్నా. నేనేం చేయాలో నాకు తెలుసు. ఈ రోజు అదే చేశా" అని రెండో వన్డే అనంతరం రోహిత్ చెప్పాడు. రెండో వన్డేలో రోహిత్ చేసిన శతకం.. 2023 అక్టోబరు తర్వాత అతడు సాధించిన తొలి వన్డే సెంచరీ. ఈ కాలంలో అతడు 13 మ్యాచ్‌ల్లో అయిదు అర్ధశతకాలు సాధించాడు. "నా శైలిలో బ్యాటింగ్ చేశా. చాలా కాలంగా ఆడుతున్నా. ఒకటి రెండు ఇన్నింగ్స్‌లు నా బ్యాటింగ్ తీరును మార్చవు. ఈ రోజు నాకు అన్ని రోజుల లాంటిదే" అని రోహిత్ చెప్పాడు. పరుగులు చేయడానికి ఏం చేయాలో తెలిసినా, ఫామ్‌ను అందుకోవడం అంత తేలిక కాలేదని అన్నాడు.

"కెరీర్‌లో ఎన్నో పరుగులు చేశా. ఎలా పరుగులు రాబట్టాలో తెలుసు. కానీ అదంత తేలిక కాలేదు. చాలా కష్టంగా మారింది. కానీ నేను ఆటను ఆస్వాదించడంపైనే దృష్టి పెట్టా'' అని రోహిత్ పేర్కొన్నాడు. "మైదానంలో అడుగుపెట్టిన ప్రతిసారీ బాగా ఆడాలనుకుంటా. కొన్నిసార్లు బాగా ఆడొచ్చు.. కొన్నిసార్లు ఆడకపోవచ్చు. ఏం చేయాలనే విషయంలో స్పష్టత ఉన్నప్పుడు.. మిగతా విషయాలేమీ పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని చెప్పాడు.

# నాకు ఎలాంటి భద్రత అవసరం లేదు: సైఫ్ అలీఖాన్



్క: దుండగుడి దాడి నుంచి బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కోలుకుంటున్నారు. ఈ దాడి అనంతరం ఆయన తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన భద్రత గురించి మాట్లాడారు.

"నాకు ఎప్పుడూ భద్రతపై నమ్మకం లేదు. ఈ దాడి జరిగిన తర్వాత 'సైఫ్‌కు సెక్యూరిటీ ఎందుకు లేదు?' అని అందరూ అడిగారు. నాకు దానిపై నమ్మకం లేదు. ఎలాంటి భద్రత వద్దు. ఎప్పుడూ సెక్యూరిటీ సిబ్బందితోనే ఉండాలని నేను అనుకోలేదు. ఈ దాడిని ఒక పీడకలగా భావిస్తున్నా. దీని తర్వాత కూడా నేను సెక్యూరిటీని ఏర్పాటుచేసుకోవాలని అనుకోవట్లేదు. నాకు ఎలాంటి ముప్పు ఉండదు. ఈ దాడి పొరపాటుగా జరిగిందని భావిస్తున్నా. ఇదేం నా జీవితాన్ని మార్చదు. అలా మార్చాలని కూడా నేను అనుకోవడం లేదు. దొంగతనానికి వచ్చిన వ్యక్తి చేసిన దాడే కానీ.. ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు" అని సైఫ్ వివరించారు.

ఇక దాడి తర్వాత చోటుచేసుకున్న పరిణామాల దృష్ట్యా సైఫ్ కుటుంబం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. ఆ సెక్యూరిటీ బాధ్యతను బాలీవుడ్ నటుడు రోనిత్ రాయ్ తీసుకున్నారు. ముంబయి వేదికగా ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. ఈ దాడి తర్వాత సైఫ్ అలీఖాన్‌తోనే ఉన్న రోనిత్ రాయ్ ఆయన ఆరోగ్యానికి సంబంధించిన అప్‌డేట్‌లను మీడియాతో పంచుకున్నారు.



# 2027లో మళ్లీ సంక్రాంతికి వస్తున్నాం

"మా ఊహలకు మించి ఈ సినిమా ప్రేక్షకులకు చేరువైంది. ఐదు.. పదేళ్లుగా థియేటర్‌కి వెళ్లనివాళ్లు కూడా ఈ సినిమా కోసం వెళ్లారు. ఈ విజయం కలా? నిజమా? అనేది కూడా అర్థం కావడం లేదు" అన్నారు వెంకటేశ్ (. ఆయన కథానాయకుడిగా... అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మించారు. దిల్‌రాజు () సమర్పకులు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా అత్యధిక వసూళ్లు సాధించిన ప్రాంతీయ చిత్రంగా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విజయోత్సవాన్ని నిర్వహించారు. ప్రముఖ దర్శకులు కె.రాఘవేంద్రరావు, వంశీ పైడిపల్లి, హరీశ్‌శంకర్, వశిష్ఠ ముఖ్య అతిథులుగా హాజరై నటులు, సాంకేతిక బృందం, పంపిణీదారులు, ప్రదర్శనకారులకి జ్ఞాపికలు అందజేశారు.

ఈ సందర్భంగా వెంకటేశ్ 'దేవుడా ఓ మంచి దేవుడా... అంటూ తన డైలాగ్‌తోనే ప్రసంగాన్ని మొదలుపెట్టి, తొలి చిత్రం 'కలియుగ పాండవులు' నుంచి కెరీర్‌లో తనకి దక్కిన విజయాల్ని గుర్తు చేసుకున్నారు. "మంచి కుటుంబ కథా చిత్రం వస్తే చూసి విజయాన్ని అందించాలని ప్రేక్షకులు బలంగా కోరుకున్నారు. సినీ ప్రేమికులు, పరిశ్రమకి కృతజ్ఞతలు. మా గురువు కె.రాఘవేంద్రరావు కొన్నేళ్లుగా ఓ మంచి కుటుంబ కథ చేస్తే, తప్పకుండా విజయవంతం అవుతుందని చెబుతుండేవారు. ఈ సినిమాతో ఆయన అంచనా నిజమైంది. నా అభిమానులు, నా కుటుంబ ప్రేక్షకులు సినిమాని పెద్ద స్థాయికి తీసుకెళ్లారు. మూతబడిన థియేటర్లని కూడా కళకళలాడించిందీ చిత్రం. దర్శకుడు అనిల్, తోటి నటులు, సాంకేతిక బృందం అద్భుతమైన పనితీరుని కనబరిచింది. 2027లో మళ్లీ సంక్రాంతికి వస్తాం. రికార్డులు కొట్టడానికి కాదు. ప్రేక్షకులకు వినోదం పంచడమే నాకు ముఖ్యం'' అన్నారు.

దర్శకుడు కె.రాఘవేంద్రరావు మాట్లాడుతూ ''సినిమా పరిశ్రమకి సంక్రాంతిని తీసుకొచ్చిందీ చిత్రం. సంక్రాంతికి విడుదలైన ఓ సినిమా ఇన్ని రోజులుగా అన్ని థియేటర్లలో ఆడటం చాలా రోజుల తర్వాత చూస్తున్నా. నేను భక్తి సినిమాలు చేసినా వినోదం, గ్లామర్‌ని బలంగా నమ్ముతాను. ఆ కోణంలోనే ప్రేక్షకులు ఈ సినిమాకి బాగా కనెక్ట్ అయ్యారు. అందరూ చాలా సహజంగా నటించార''న్నారు. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.




# క్రైమ్ జర్నలిస్ట్ జర్నీ.. అలరించడానికి కొత్త వెబ్‌సిరీస్ రెడీ

'ప్రతి సర్కస్‌కూ రింగ్ మాస్టర్ అవసరం. కానీ, రింగ్ మాస్టర్‌గా నేను చాలా వినోదాన్ని ఆస్వాదిస్తున్నా. విశ్రాంతిగా కూర్చొని మీరూ సర్కస్‌ను ఎంజాయ్ చేయండి సర్' అంటున్నాడు షకీబ్ సలీమ్. అతడు కీలక పాత్రలో సుధీర్ మిశ్రా, సంజీవ్ కౌల్ దర్శకత్వంలో రూపొందిన సరికొత్త వెబ్‌సిరీస్ 'క్రైమ్ బీట్' (%జతీఱఎవ దీమ్‌%). సాబా ఆజాద్, రాహుల్ భట్, సాయి తమంకర్, డానిష్ హుస్సైన్, ఆదినాథ్, రాజేశ్ తైలాంగ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

జర్నలిజం ఇతివృత్తంగా ఇప్పటివరకూ వివిధ భాషల్లో అనేక సినిమాలు, వెబ్‌సిరీస్‌లు ప్రేక్షకులను పలకరించాయి. ఆ కోవలోనే ఈ ఆసక్తికర సిరీస్ రాబోతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో (%గజుజు%5) ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 'క్రైమ్ బీట్' వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ జీ5 ట్రైలర్‌ను విడుదల చేసింది. ఆద్యంతం అలరించేలా ట్విస్ట్‌లతో సిరీస్‌ను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

క్రైమ్ జర్నలిస్ట్ జర్నీగా..: వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితంలో సమస్యలతో సతమతమవుతూ ఉంటాడు క్రైమ్ రిపోర్టర్ అభిషేక్ (షకీబ్ సలీమ్). రిపోర్టింగ్‌లో సరైన కథనాలు ఫైల్ చేయకపోతే, తిరిగి డైలీ న్యూస్ ఆఫీస్‌కు వెళ్లాల్సి వస్తుందని ఆందోళన పడుతూ ఉంటాడు. ఈ క్రమంలో ఓ మహిళ అపహరణకు గురవుతుంది. ఈ కేసును పరిశోధించే క్రమంలో ఇండియా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బిన్నీ చౌదరి గురించి తెలుస్తుంది. అతడి గురించిన వివరాలు సేకరించడం మొదలు పెట్టిన తర్వాత అభిషేక్ జీవితం పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు అవుతుంది. మరి బిన్నీ చౌదరి ఆచూకీని అభిషేక్ ఎలా కనిపెట్టాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి? అన్నది వెబ్‌సిరీస్. 'జీవితంలో పైకి వెళ్లాంటే, ప్రతి విషయంలోనూ తలవంచుకుని ఉండటం మరింత ముఖ్యం' వంటి సంభాషణలు సిరీస్‌పై ఆసక్తిని పెంచుతున్నాయి. థ్రిల్లింగ్ ఇన్వెస్టిగేటివ్ మోడ్‌లో సిరీస్‌ను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.



# ఫేక్ అకౌంట్లు.. ఫ్యాన్ వార్‌లు.. నిద్రలేచిన పైరసీ భూతం..

: పైరసీ.. సినీ పరిశ్రమకు పట్టిన చీడపురుగు. వందల, వేల మంది కష్టాన్ని మింగేస్తూ.. కోట్ల రూపాయల వ్యాపారానికి నష్టం కలిగించే దుర్మార్గపు చర్య. 'ధూమపానం.. మద్యపానం ఆరోగ్యానికి హానికరం' అంటూ సినిమా ప్రదర్శన ముందు ఎలా ప్రకటన వస్తుందో 'పైరసీని ప్రోత్సహించకండి' అంటూ ఒకప్పుడు హీరోల సంభాషణ వినిపించేది. సినిమా విడుదలకు ముందే ప్రచార కార్యక్రమాల్లోనూ ప్రస్తావించేవారు. సినీ పరిశ్రమ వర్గాలు, పోలీసులు దీనిపై ఉక్కుపాదం మోపడంతో చాలా వరకూ తగ్గింది. కరోనా తర్వాత ఓటీటీల రాకతో పైరసీ అనే మాట పెద్దగా వినిపించలేదు. అందుకు కారణం సినిమా విడుదలైన తర్వాత నెలకో, రెండు నెలలకో ఓటీటీలోకి వస్తుండటం, స్మార్ట్‌ఫోన్, డేటా వినియోగం మరింత అందుబాటులో రావడంతో పైరసీ చూసే వాళ్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది.

మొన్న 'గేమ్ ఛేంజర్'.. ఇప్పుడు 'తండేల్'

నివురు గప్పిన నిప్పులా ఉన్న పైరసీ భూతం మళ్లీ జడలు విప్పింది. రామ్‌చరణ్ (%=ఘఎ జష్ట్రఘతీఘఅ%) కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'గేమ్ ఛేంజర్'. (%+ఘఎవ జష్ట్రఘఅస్త్రవతీ%) సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో దిల్‌రాజు నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అదే సమయంలో అత్యుత్తమ నాణ్యత కలిగిన హెచ్‌డీ ప్రింట్ ఆన్‌లైన్‌లోకి వచ్చేసింది. దీంతో చిత్ర బృందంతో పాటు, మెగా అభిమానులు సైతం షాకయ్యారు. దీనికి తోడు, ఓ లోకల్ ఛానల్‌లో పైరసీ కాపీని ప్రసారం చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. చిత్ర బృందం, మెగా అభిమానులు రంగంలోకి దిగి, సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయా లింక్‌లను తొలగించారు. అయినా కూడా సామాజిక మాధ్యమాల్లో కొత్త అకౌంట్‌లు క్రియేట్ చేసి, సినిమాలోని కీలక సన్నివేశాలను పలువురు నెటిజన్లు పంచుకోవడం గమనార్హం.

ఏకంగా ఆర్టీసీ బస్సులో..

నాగచైతన్య కథానాయకుడిగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తండేల్'. సాయిపల్లవి కథానాయిక. ఈ చిత్రం మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. విడుదలై కనీసం మూడు రోజులైనా కాకముందే ఈ మూవీని ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో ప్రదర్శించడం కలకలం రేపింది. దీనిపై చిత్ర నిర్మాత బన్ని వాసు తీవ్రంగా స్పందించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకూ సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లో, సామాజిక మాధ్యమాల్లో కనపడుతూ వచ్చిన పైరసీ ప్రింట్‌లు ఇప్పుడు లోకల్ ఛానళ్లు, ప్రజారవాణాలో ప్రదర్శితమవడాన్ని తీవ్రంగానే పరిగణించాలి.

ప్రేక్షకులకు స్వీయ నియంత్రణ ఏది?

ఒకప్పుడు థియేటర్‌కు వెళ్లిన ప్రేక్షకుడు టైటిల్ కార్డ్ నుంచి ఎండ్ కార్డు వరకూ సినిమాను ఆస్వాదించేవాడు. సెల్‌ఫోన్ రాకతో చాలా మందిలో ఓ కొత్త జాడ్యం మొదలైంది. సినిమా మొదలవడమే ఆలస్యం ఫోన్ తీసి, ఫొటోలు తీయడం, వీడియోలు రికార్డు చేసి స్టేటస్ పెట్టడం, స్నేహితులకు పంపడానికే అన్నట్లు కొందరు థియేటర్‌కు వెళ్తున్నారు. థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న సినిమాను రికార్డు చేయకూడదన్న కనీస స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నారు. పైగా సినిమాను ఆస్వాదించేవారికీ ఇది ఇబ్బంది కలిగించే విషయం. ఇంకొందరు ఇంకాస్త అడుగు ముందుకు వేసి, సామాజిక మాధ్యమాల్లో ఆ కీలక సన్నివేశాలను పోస్ట్ చేస్తున్నారు. దీనివల్ల చాలా మంది ముందే ఆ సీన్స్ చూసేస్తున్నారు. ఇక థియేటర్‌లో తొలిసారి ఆ సినిమా చూస్తున్నప్పుడు కలిగే అనుభూతిని నగటు ప్రేక్షకుడు కోల్పోతున్నాడు. చదువుకున్న వాళ్ల ప్రవర్తనే ఇలా ఉంటే, ఇక ఆకతాయిల సంగతి మరి చెప్పాల్సిన పనిలేదు.

ఫేక్ అకౌంట్లు.. ఫ్యాన్ వార్‌లు..

ఒకరకంగా పైరసీకి మరో కారణం ఫ్యాన్‌వార్స్. హీరోను అభిమానించడంలో తప్పులేదు. కానీ, ఎదుటి హీరోని హేళన చేయడం, మీమ్స్ రూపంలో కించ పరిచేలా పోస్టులు పెట్టడం, అసభ్య పదజాలం వాడటం గత కొంత కాలంగా సామాజిక మాధ్యమాల్లో శ్రుతిమించిపోతోంది. సినిమాపై తమ అభిప్రాయాన్ని పంచుకోవడంలో తప్పులేదు కానీ, తమకు నచ్చని హీరో సినిమా విడుదలైతే, మొదటి రోజే నెగెటివ్ టాక్ వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టడం, హ్యాష్‌ట్యాగ్స్‌తో ట్రెండ్ చేయడం పరిపాటిగా మారింది. తాజాగా విశ్వక్‌సేన్ 'లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన ఘటన కారణంగా నెగెటివ్ ప్రచారం మొదలు పెట్టారు. ఒకటి కాదు, రెండు కాదు, సినిమాను బ్యాన్ చేయాలని ఏకంగా పాతికవేల పోస్టులు పెట్టారని స్వయంగా హీరోనే చెప్పడం గమనార్హం.




# ఎయిర్‌టెల్‌కు ఊరట.. జియో, వొడాఫోన్ ఐడియాకు మళ్లీ షాక్

ప్రైవేటు టెలికాం కంపెనీలైన జియో వొడాఫోన్ ఐడియాకు మరోసారి షాక్ తగిలింది. జులైలో చేపట్టిన ధరల పెంపు కారణంగా వరుసగా సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న ఆ కంపెనీలు.. అక్టోబర్‌లోనూ మరోసారి పెద్దసంఖ్యలో యూజర్లను కోల్పోయాయి. ఎయిర్‌టెల్ మాత్రం కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకోగలిగింది. అలాగే, ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి స్వల్పంగా సబ్‌స్క్రైబర్ల సంఖ్యను పెంచుకుంది. అక్టోబర్ నెలకు గానూ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెలువరించిన డేటాలో ఈ విషయం వెల్లడైంది.

అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్ 19.29 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకుంది. సెప్టెంబర్ నెలలో ఇదే కంపెనీ 14.35 లక్షల మంది యూజర్లను చేజార్చుకోవడం గమనార్హం. సెప్టెంబర్ నెలలో దాదాపు 79.7 లక్షల మంది యూజర్లను జియో కోల్పోగా.. అక్టోబర్‌లో మరో 37.60 లక్షల మంది ఆ నెట్‌వర్క్‌ను వీడారు. అప్పుల ఊబిలో ఉన్న వొడాఫోన్ ఐడియా నుంచి మరో 19.77 లక్షల మంది యూజర్లు ఆ నెట్‌వర్క్‌కు గుడ్‌బై చెప్పారు. సెప్టెంబర్‌లో ఈ సంఖ్య 15.5 లక్షలుగా ఉంది.

టారిఫ్‌ల సవరణ అనంతరం ప్రైవేటు రంగ టెలికాం సంస్థల నుంచి పెద్దఎత్తున యూజర్లను ఆకర్షించిన బీఎస్ఎన్ఎల్.. అక్టోబర్ నెలలో కొత్తగా మరో 5 లక్షల మంది యూజర్లను పెంచుకుంది. సెప్టెంబర్‌లో పెరిగిన 8.5 లక్షల మంది యూజర్లతో పోలిస్తే ఈ సంఖ్య కాస్త తక్కువే. పెద్దసంఖ్యలో యూజర్లను కోల్పోయినప్పటికీ.. 39.9 శాతం మార్కెట్ వాటా వరంగా రిలయన్స్ జియోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బీఎస్ఎన్ఎల్ 8.50 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. 4జీ సేవలు విస్తృతస్థాయిలో అందుబాటులోకి వస్తే బీఎస్ఎన్ఎల్ యూజర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.




# పబ్లిక్ ఇష్యూలకు భలే గిరాకీ

దిల్లీ: ఆర్థిక వృద్ధి, అనుకూల మార్కెట్ పరిస్థితులు, నియంత్రణ నిబంధనల్లో మెరుగుదలతో కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు వచ్చేందుకు అమితాసక్తి చూపించాయి. దీంతో ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.1.6 లక్షల కోట్ల నిధులను ఆయా కంపెనీలు ఐపీఓల ద్వారా నిధుల్ని సమీకరించాయి. వచ్చే ఏడాది కూడా ఐపీఓల హవా కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఈ ఏడాదిలో చూస్తే ఇష్యూకు వస్తున్న కంపెనీలపై నమ్మకం ఉంచడంతో పాటు, మదుపర్లు లిస్టింగ్ రోజు లాభాలను అందుకోవడానికి ఆసక్తి చూపించినట్లు అర్థమవుతోంది. ఈ ఏడాది హ్యుందాయ్ మోటార్ ఇండియా రూ.27,870 కోట్ల నిధుల్ని మెగా ఐపీఓ ద్వారా సమీకరించి దేశంలో చరిత్ర సృష్టించింది.

సగటు ఐపీఓ పరిమాణం రూ.1,700 కోట్లు

2023లో ఐపీఓల సగటు పరిమాణం రూ.867 కోట్లు కాగా, ఈసారి అది రూ.1,700 కోట్లకు పెరిగింది. అగ్రశ్రేణి, మధ్య-చిన్న స్థాయి మార్కెట్ విలువ కలిగిన వివిధ కంపెనీలు ఈ ఏడాది ఐపీఓకు వచ్చాయి. ఈ నెలలోనూ కనీసం 15 ఐపీఓలు నిధుల సమీకరణకు రావడం చూస్తుంటే, ఐపీఓ మార్కెట్ ఎంత వెలిగిపోతోందో అర్థమవుతోంది.

ఇవీ కారణాలు

రిటైల్ మదుపర్ల ఆసక్తి, మొబైల్ నుంచే సులువుగా దరఖాస్తుకు వీలు, బలమైన దేశీయ పెట్టుబడులు, విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల భాగస్వామ్యం (సెకండరీ మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నా సరే), ప్రైవేటు మూలధన పెట్టుబడులు పెరగడం, మౌలిక సదుపాయాలు తదితర కీలక రంగాలపై ప్రభుత్వ వ్యూహాత్మక దృష్టి వంటివి దేశంలో నిధుల సమీకరణకు బలమైన పునాది వేశాయని ఆనంద్‌రాఠీ అడ్వైజర్స్ డైరెక్టర్, హెడ్-ఈసీఎం, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వి.ప్రశాంత్ రావు వెల్లడించారు. ఐపీఓల ద్వారా నిధుల సమీకరణ వచ్చే ఏడాది మరింత పుంజుకుంటుందని, 2024ను అధిగమించి రికార్డు స్థాయిలో ఐపీఓలు నమోదయ్యే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎక్స్ఛేంజీల వద్ద ఉన్నసమాచారం ప్రకారం, ఈ ఏడాది 90 కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు వచ్చాయి. ఇవన్నీ కలిపి రూ.1.6 లక్షల కోట్ల నిధుల్ని సమీకరించాయి. ఈ నెల 23-24న ముగియనున్న 8 ఐపీఓలతో కలిపి ఈ మొత్తం సేకరిస్తున్నాయి. ఈ నెల 23న రూ.500 కోట్ల యునిమెక్ ఏరోస్పేస్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఐపీఓ మొదలు కాబోతోంది. ఐపీఓల నుంచే కాకుండా వొడాఫోన్ ఐడియా ఎఫ్‌పీఓ (మలి విడత పబ్లిక్ ఇష్యూ) ద్వారా రూ.18,000 కోట్లను సమీకరించింది. 2023లో 57 సంస్థలు ఐపీఓల ద్వారా రూ.49,436 కోట్ల నిధుల్ని ప్రాథమిక మార్కెట్ నుంచి సేకరించాయి. 2021లో 63 కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.1.2 లక్షల కోట్లు సమీకరించగా, గత రెండు దశాబ్దాల నుంచి ఇదే రికార్డుగా ఉండేది. ఇప్పుడు దాన్ని 2024 అధిగమించింది.

ఎస్ఎంఈ విభాగంలోనూ..

చిన్న, మధ్య స్థాయి సంస్థల (ఎస్ఎంఈ) విభాగంలోనూ ఐపీఓల సందడి కొనసాగింది. 238 ఎస్ఎంఈ కంపెనీలు రూ.8,700 కోట్లు సమీకరించాయి. 2023లో ఎస్ఎంఈలు సమీకరించిన రూ.4,686 కోట్లతో పోలిస్తే ఇది రెట్టింపు కావడం విశేషం.

సూచీలు సరికొత్త గరిష్ఠాలకు చేరి, మళ్లీ వెనక్కి

దేశీయ ఈక్విటీ మార్కెట్లు రికార్డు స్థాయిలో ఈ ఏడాది పని తీరు కనబరిచాయి. నిఫ్టీ 50 సెప్టెంబరు 27న 26,216 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠ స్థాయిని తాకింది. బీఎస్ఈ సెన్సెక్స్ సెప్టెంబరు 26న 85,836 పాయింట్ల జీవనకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది.

సోలార్91 క్లీన్‌టెక్ ఇష్యూ ధర రూ.185-195

సోలార్91 క్లీన్‌టెక్ ఐపీఓకు ఇష్యూ ధరను రూ.185-195గా నిర్ణయించింది. ఈ నెల 24-27 తేదీల్లో ఈ ఐపీఓ ఉండనుంది. కంపెనీ షేర్లు బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌పై నమోదు కానున్నాయి. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.106 కోట్ల నిధులను సమీకరించబోతోంది. ప్రతిపాదిత ఐపీఓలో 54.36 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది.

# వరుస నష్టాలకు బ్రేక్.. లాభాల్లో ముగిసిన సూచీలు

ఎ ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (%హ్‌శీఎ ఝతీనెవ్%) లాభాల్లో ముగిశాయి. గత వారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో నేడు లాభాల్లో కదలాడాయి. దీంతో ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెలువడడం ఆసియా సహా మన మార్కెట్లలోనూ సానుకూల వాతావరణానికి కారణమైంది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి.



సెన్సెక్స్ ఉదయం 78,488.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,041.59) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,918.12 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 498.58 పాయింట్ల లాభంతో 78,540.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్ల లాభంతో 23,753.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 85.13 వద్ద జీవనకాల కనిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. జొమాటో, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.96 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2640 డాలర్ల వద్ద కొనసాగతోంది.

ఫిబ్రవరి 1న మార్కెట్లు పనిచేస్తాయ్

దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఫిబ్రవరి 1న కూడా యథాతథంగా పనిచేయనున్నాయి. బడ్జెట్ సందర్భంగా శనివారం కూడా ట్రేడింగ్ నిర్వహించనున్నట్లు రెండు స్టాక్ ఎక్స్ఛేంజీలు సోమవారం ఓ సర్క్యులర్‌లో తెలిపాయి. ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు ఈక్విటీ ట్రేడింగ్, కమొడిటీ ట్రేడింగ్ సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది.

# ఉద్యోగులకు అదిరే గిఫ్ట్‌లు.. కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు ఇచ్చిన కంపెనీ

చెన్నై: దసరా, దీపావళి వంటి పండుగల సమయాల్లో ఏవైనా కంపెనీలు బోనస్ ఇస్తేనే ఆ ఉద్యోగులు ఎంతగానో సంబరపడిపోతారు. మరి అలాంటిది ఖరీదైన వస్తువులు కానుకగా ఇస్తే.. ఎగిరి గెంతులేస్తారు కదా! అలాంటి మధుర క్షణాలనే ప్రస్తుతం ఎంజాయ్ చేస్తున్నారు చెన్నైకి చెందిన ఓ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ కంపెనీ సిబ్బంది. చెన్నై ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న సర్‌మౌంట్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతిభావంతులైన కొందరు ఉద్యోగులకు ఖరీదైన బహుమతులను అందజేసింది. పనిలో ఉద్యోగుల్ని మరింతగా ప్రోత్సహించడంతో పాటు అత్యున్నత లక్ష్యాల్ని సాధించేలా వారిని ప్రేరేపించేలా 20 మందికి టాటా కార్లు, యాక్టివా స్కూటర్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లను బహుమతులుగా అందజేసింది. లాజిస్టిక్స్ రంగంలో సరకుల రవాణా, పారదర్శకత, సరఫరా గొలుసులో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించేందుకు ఈ సంస్థ పనిచేస్తుంది.

అన్ని వ్యాపారాల్లో లాజిస్టిక్స్‌ను సరళీకృతం చేయడమే తమ కంపెనీ లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ డెంజిల్ రాయన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సంప్రదాయ షిప్పింగ్, లాజిస్టిక్స్ ప్రక్రియలో సవాళ్లకు సమర్థమంతమైన పరిష్కాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు సంక్షేమ



కార్యక్రమాలను అమలు చేయడం వల్ల వారిలో సంతృప్తిని పెంచడమే కాకుండా ఉత్పాదకత పెరుగుతుందన్నారు. ప్రేరణ పొందిన ఉద్యోగులు ఉత్తమ పనితీరు కనబరుస్తారని తెలిపారు.

# జనవరి నుంచి ఈ ఫోన్లలో వాట్సప్ సేవలు బంద్.. జాబితా ఇదే

యూజర్లకు కొత్త తరహా ఫీచర్లను అందించడంతో పాటు భద్రతాపరంగానూ వాట్సప్ ( ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంటుంది. యాప్‌లో బగ్స్ ఉంటే సరిచేయడంతో పాటు లేటెస్ట్ సాంకేతికత అందుకోలేని పాత ఫోన్లకు తన సపోర్ట్‌ను నిలిపివేస్తూ ఉంటుంది. కొత్త ఏడాదిలోనూ కొన్ని ఫోన్లకు వాట్సప్ సేవలు నిలిచిపోనున్నాయి. ఇప్పటికీ యూజర్లు ఆ ఫోన్లు వాడుతుంటే కొత్త ఫోన్లకు అప్‌గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది.

దాదాపు 9-10 ఏళ్ల క్రితం తీసుకొచ్చిన ఆండ్రాయిడ్ కిట్‌క్యాట్ ఓఎస్‌తో పనిచేస్తున్న ఫోన్లకు జనవరి 1 నుంచి వాట్సప్ తన సేవలను నిలిపివేయనుంది. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు వాట్సప్ వేదికగానూ మోసాలకు పాల్పడుతున్న వేళ.. పాత ఫోన్లలో వాట్సప్ వాడకం శ్రేయస్కరం కాదు. ఈ క్రమంలోనే ఆయా ఫోన్లకు వాట్సప్ తన సపోర్ట్ నిలిపివేయనుంది. ఐఓఎస్ 15.1, అంతకంటే పాత వెర్షన్లు వాడుతున్న ఐఫోన్లకూ తన సపోర్ట్ నిలిపివేస్తున్నట్లు వాట్సప్ తెలిపింది. ఒకవేళ ఎవరైనా ఇప్పటికీ పాత ఐఫోన్ 5ఎస్, ఐఫోన్ 6, ఐఫోన్ 6 ప్లస్ ఫోన్లు వాడుతుంటే వారు కూడా కొత్త ఫోన్లకు అప్‌గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ యూజర్లకు మే 5 వరకు గడువు ఉంది.

వాట్సప్ సేవలు నిలిచిపోనున్న ఆండ్రాయిడ్ ఫోన్లు ఇవే..

శాంసంగ్ గెలాక్సీ ఎస్3, మోటో జీ, హెచ్‌టీసీ వన్‌ఎక్స్, హెచ్‌టీసీ వన్ ఎక్స్‌ం, హెచ్‌టీసీ డిజైర్ 500, హెచ్‌టీసీ డిజైర్ 601, శాంసంగ్ గెలాక్సీ నోట్2, శాంసంగ్ గెలాక్సీ ఎస్4 మినీ, మోటో రేజర్ హెచ్‌డీ, మోటో ఈ 2014, ఎల్‌జీ ఆప్టిమస్ జీ, ఎల్‌జీ నెక్సస్ 4, ఎల్‌జీ జీ2 మినీ, ఎల్‌జీ ఎల్ 90, సోనీ ఎక్స్‌పీరియా జడ్, సోనీ ఎక్స్‌పీరియా ఎస్పీ, సోనీ ఎక్స్‌పీరియా టీ, సోనీ ఎక్స్‌పీరియా వి తదితర ఫోన్లు ఉన్నాయి. దాదాపు పదేళ్ల క్రితం వచ్చిన ఈ ఫోన్లు ఇప్పటికీ వాడుతుండడం అరుదు. ఒకవేళ ఎవరైనా వాడుతుంటే మాత్రం వాట్సప్ సేవల కోసం కొత్త ఏడాదిలో కొత్త ఫోన్‌కు మారాల్సిందే!

# హార్వర్డ్‌లో భారత సదస్సుకు నీతా అంబానీ

బోస్టన్: హార్వర్డ్‌లో జరగనున్న భారత సదస్సుకు ముఖ్య అతిథిగా రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ హాజరు కానున్నట్లు ది ఇండియా కాన్ఫరెన్స్ ఎట్ హార్వర్డ్ (ఐసీహెచ్) ఆదివారం వెల్లడించింది. బోస్టన్‌లో 2025 ఫిబ్రవరి 15-16 తేదీల్లో ఈ సదస్సు జరగనుంది. 'భారత్‌లో ప్రభావశీల వ్యక్తుల్లో నీతా అంబానీ ఒకరు. దాతృత్వం, విద్య, సాంస్కృతిక రంగాల్లో సేవా కార్యక్రమాల్లో ముందున్నారు. సామాజిక సమానత కార్యక్రమాల ద్వారా 8 కోట్ల మంది జీవితాలపై ఆమె ప్రభావం చూపారు. భారత అంతర్జాతీయ ముఖచిత్రంపై నీతా ముఖ్యమైనవారు' అని ఐసీహెచ్ నిర్వాహకులు వెల్లడించారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్, హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ సంయుక్తంగా ఈ వార్షిక కార్యక్రమాన్ని చేపడతాయి.

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11: నిర్మల్ జిల్లా బైంసా మండలంలోని పెండ్పల్లి గ్రామంలో సోమవారం నుంచి జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు ఈనెల 15వ తేదీ వరకు అధికారులు నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా, సోమవారం పెండ్పల్లి గ్రామంలో పలు కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా సంఘాల మహిళలు రోడ్లపై చెత్తను తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు. మురికి కాలువల వెంబడి ఆయా వార్డుల్లో పరిశుద్ధం పై ప్రజలకు అవగాహన కలిగే ర్యాలీలను నిర్వహించారు. వార్డు ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఇండ్లలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడి సెంటర్లో పిల్లలతో కలిసి ఉపాధ్యాయులు నేర్పిస్తున్న పాటలను పిల్లలతో కూర్చొని పాటలు విన్నారు మరియు పిల్లలతో పలు వాక్యాలు చదివించారు. పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదువుతున్నారని ఇక్కడ చదువుతున్న గురువులకు అభినందించారు. మరియు మధ్యాహ్నం భోజనం పిల్లలతో కలిసి భోజనం చేశారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకరంగా అందిస్తున్న మధ్యాహ్నం భోజనం చాలా రుచికరంగా ఉందని వంట చేసే వాళ్లకు అభినందించారు. అలాగే ప్రతిరోజు పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ. ఎంపీడీవో. ఎంపీ ఓ.మొహమ్మద్ మోజమ్ హుస్సేన్. ఏపీఓ శివలింగం. గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి అరుణ్ కుమార్. పంచాయతీ సెక్రెటరీ కవిత వివిధ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతరకు వేళాయే.!

## -ఈ నెల11నుండి15 వరకు జరగనున్న జాతర

## -ముస్తాబు అవుతున్న వన దేవతల గద్దెలు



మణుగూరు, ఫిబ్రవరి 11 (భారతశక్తి): మండలంలోని తోగ్గూడెం గ్రామంలో కొలువై ఉన్న సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు వేళయ్యింది. ఈ నెల 11 నుండి 15 వరకు జరిగే వన దేవతల చిన్న జాతరకు పరిసర ప్రాంతాల నుండి గిరిజనులు, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయ కమిటీ చైర్మన్ ఊకే వీరయ్య, వైస్ చైర్మన్ బొగ్గం రాజు, కమిటీ మెబర్లు భావిస్తున్నారు. గిరిజనుల కుల దైవం ఇలావేల్పు సమ్మక్క-సారలమ్మ వన దేవతల జాతర ప్రతి ఏటా ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి సహకారం అందిస్తుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వన దేవతల పరిసరాల్లో సింగరేణి సారధ్యంతో శుభ్రం చేయిస్తున్నారు. వన దేవతల ఆలయం, ప్రధాన ద్వారం, గద్దెలకు విద్యుత్ దీపాల అలంకరణ, వివిధ రకాల రంగులతో సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. గద్దెల వద్ద తోపులాట జరగకుండా స్టీల్ పైపులతో చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేశారు.

::జాతర మొదలయ్యేది.::

తోగ్గూడెం గ్రామంలో కొలువై ఉన్న సమ్మక్క-సారలమ్మ చిన్న జాతర నేడు మంగళవారం అర్ధరాత్రి మండె వెలిగిస్తారు. మండె వెలిగించడంతో జాతర మొదలైనట్లుగా భావిస్తారు. తర్వాత రోజు బుధవారం మధ్యాహ్నం వన దేవత అయిన సారలమ్మ తల్లి ఆవిరి కుండలను ఆలయ పూజారి పర్శిక రాజమ్మ గిరిజన సంప్రదాయాల నడుమ గద్దెల పైకి తీసుకువస్తారు. 13న గురువారం సాయంత్రం సమ్మక్క దేవత ఎర్ర జెండాల కర్రలతో గిరిజన సంప్రదాయ నృత్యాలతో సంకులు గద్దెలకు చేరుకుంటాయి. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.

శనివారం వన దేవతలు తిరిగి వన ప్రవేశం చేయడంతో సంబురాలు ముగిస్తాయని ఆలయ కమిటీ మెంబర్లు కొమరం సైదులు, పులిమాద్రి వీరభద్రం, పిసోడి పుల్లారావు, ఇమ్మడి విరస్వామి, కొరసం రవి, ఊకె మంగ, కొమరం నిర్మల, కొమరం సరిత, అడబాల సత్యవతి, మడకం గోపమ్మలు మీడియాకు తెలిపారు.

# సామాన్యులకు నీరు లేదు, ప్రభుత్వ ఉద్యోగులు పన్నులు కట్టకపోయినా నీళ్లు ఆగే పరిస్థితులు లేవు.

## -ఇంటి పన్నులు,నీటి పన్నుల రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారతశక్తి) ఫిబ్రవరి 11:హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గత 14 సంవత్సరాలుగా నీటి పన్ను చెల్లించని ఒక ప్రభుత్వ పంచాయితీ ఉద్యోగి నుండి పన్ను బకాయి వసూలు చేయలేక 10 రోజులుగా ఆ వీధిలోని ప్రజలందరికి నీటి సరఫరాను నిలిపి వేసిన ఘటన పుర ప్రజలను విస్మయానికి గురిచేసింది.ప్రభుత్వ నియమ,నిబంధనలకు తుంగలో తొక్కుతూ మున్సిపల్ అధికారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ పన్నులు చెల్లిస్తున్న తమకు 10 రోజులుగా నీటి సరఫరాను బంద్ చేసిన మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది 14 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగి నుండి నీటి పన్ను బకాయి ఎందుకు వసూలు చేయలేదని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.14 సంవత్సరాల నుండి నీటి పన్ను చెల్లించని ఉద్యోగి ఇంట్లో మిషన్ భగీరథ పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా చేస్తూన్న మున్సిపాలిటీ సిబ్బంది పన్నులు చెల్లిస్తున్న తమకు నీటి సరఫరాను ఎలా ఆపుతారని గత 10 రోజులుగా నీళ్లులేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నమని కాలనీ ప్రజలు మండిపడ్డారు.ఈ విషయమై మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ వినోద్ కుమార్ వివరణ అడగగా తనకు తెలియదంటూ నిర్లక్ష్యంగా సమాధానమివ్వడం గమనార్హం.ప్రత్యేక అధికారి పాలనలోనూ మున్సిపల్ అధికారుల వైఖరి మారకపోవడం శోచనీయమని మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంటి పన్నులు, నీటి పన్నుల వసూళ్ల రికార్డులు, బిల్లుల చెల్లింపులకు సంబంధించిన దస్త్రాలను విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తే, తమ అధికారం అడ్డుపెట్టుకొని మున్సిపల్ అధికారులు అడ్డగోలుగా చేసిన అక్రమాలు వెలుగులోకి వస్తాయని, ప్రత్యేక అధికారుల పాలనలోనూ మారని మున్సిపల్ అధికారుల తీరుపై పుర ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు.

# పాస్టర్స్ జిల్లా కమిటీ సమావేశమును విజయవంతం చేయాలి : పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు

సూర్యాపేట జిల్లా బ్యూరో, (భారత శక్తి)ఫిబ్రవరి 11:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టీజేఏ ప్రెస్ క్లబ్ నందు సోమవారం నిర్వహించిన పాస్టర్ల సమావేశములో పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు వర్కింగ్ ప్రెసిడెంట్ యెహొషాపాతు,సైధా నాయక్, నందిపాటి శ్రీనులతో కలిసి మాట్లాడారు. ఫిబ్రవరి నెల 12 న సూర్యాపేట జిల్లా పాస్టర్స్ యొక్క ఆత్మీయ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని సీయోను షాలెం ప్రార్థన మందిరం నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా పరిదిలోని 4 నియోజక వర్గాల నుండి ఆత్మీయ దైవజనులు పాల్గొనుచున్నందునఇట్టి కార్యక్రమమునకు నియోజక వర్గంలోని దైవసేవకులు అందరూ పాలుపొంది క్రైస్తవ సమస్యలపై అందరూ గలమెత్త వలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. కావున హుజూర్ నగర్ నియోజక వర్గంలోని ఏడు మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాలూపొంది కార్యక్రమమును విజయవంతం చేయగలరని పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు పిలుపు నిచ్చారు.




# ఘనంగా ఎం పి వంశీ కృష్ణ జన్మదిన వేడుకలు



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 11(భారత శక్తి):పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలను ఊరు మందమర్రి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం లో ఎంపీ చేపడుతున్న పనులతో అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు పోతుందని తెలిపారు. యువత కోసం నిరంతరం పోరాడే వ్యక్తి గడ్డం వంశీకృష్ణ అని పెద్ది అక్షయ్ కుమార్ కొనియాడరు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఊరు మందమర్రి నాయకులు ఐదా కమల్, బైరినేని చంద్రశేఖర్, రెడ్డి ఆకాష్, గుండం అంజి, హరి ప్రసాద్,కృష్ణ, మనుబోతుల సంపత్, పెద్ద విక్రం, మల్లికార్జున్, అట్టెం అఖిల, కూన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులపై దాడి చేయడం హేయమైన చర్య: వి.హెచ్.పి అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్



బూర్గంపాడు, ఫిబ్రవరి 11 (భారతశక్తి): చిలుకూరు ఆలయంలోని ప్రధానార్చకులు రంగరాజన్ పై జరిగిన హత్యాయత్నాన్ని విశ్వ హిందూ పరిషత్ (వి.హెచ్.పి) అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండలంలోని సారపాక ప్రధాన కేంద్రంలో గల సాకేతపురి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో విలేకరులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ అర్చకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని దేవాలయ వ్యవస్థపై, అర్చక వ్యవస్థపై, సామాజిక సంస్కరణ వ్యవస్థపై, యావత్ హిందూ సమాజంపై జరిగిన దాడిగా వి.హెచ్.పి భావిస్తుదని తెలిపారు. దాడికి పాల్పడ్డ సంఘవిద్రోహ శక్తులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. సనాతన ధర్మపరంపరకు అవమానం కలిగించిన దోషులను హిందూ సమాజం ఏనాటికి క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల శ్రీ సీతారాముల పుణ్య క్షేత్రం అయిన భద్రాచలంలో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం నిర్వహించిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన రమేష్ పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సభల్లో శ్రీరాముని, రామాయణాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే నోరు మెదపక పోవడం బాధాకర విషయమన్నారు. రంగరాజన్ పై జరిగిన హత్యాయత్నం పై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నింధితుల వెనకాల ఉన్న సంఘ విద్రోహ శక్తులను చట్టప్రకారం ఉక్కుపాదంతో అణిచివేసే చర్యలు పోలీసులు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రంగరాజన్ తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విశ్వ హిందూ పరిషత్ తరుపున కోరారు.

# అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఫిబ్రవరి 11:ప్రజలకు ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ దగ్గర మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వద్ద వెలుగు మట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసే విధంగా ఆర్చి ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని, మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్కు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్సు సర్వీస్ నడిపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులోని ప్రగతి రీసార్ట్ ను ట్రెడిషనల్ ప్లాంట్స్ తో ఆకర్షణీయంగా తయారు చేశారని, అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని , ఒకసారి ప్రగతి రీసార్ట్ కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్క్ కు మంచి గుర్తింపు రావాలని అన్నారు.

పార్క్ లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పార్క్ కు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఉండాలని అన్నారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యూ పాయింట్ దగ్గర చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి, సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారిగా అర్బన్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు పూర్తిచేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్, అటవీ బీట్ అధికారులకు యూనిఫామ్, షూస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల మహాధర్నాలో పాల్గొన్న కామారెడ్డి ప్రజా సంఘాల జిల్లా నాయకులు





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 11: బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ ఈరోజు హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహా ధర్నాలో రాష్ట్ర నలుమూలల నుండి కార్మికులు కర్షకులు రైతులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా బాబులకు తప్ప పేదలకు కాదని నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ మహా ధర్నాకు కామారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూత్రం నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ తో పాటు జిల్లా నుండి 100 మంది పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy